


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 22-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 99 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## రాజా, కనిమొళి
# ఇద్దరూ నిర్దోషులే

- నిందితులందరూ నిర్దోషులే..
- సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు..
- డీఎంకే శ్రేణుల సంబరాలు ..
- కేసువెంట నిలిచిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు..

దిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2జీ స్పెక్ట్రం కుంభకోణం కేసులో టెలికాం శాఖ మాజీ మంత్రి ఎ. రాజా, డీఎంకే ఎంపీ కనిమొళి నిర్దోషులుగా తేలారు. ఈ మేరకు పాటియాలా సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం గురువారం తీర్పు వెలువరించింది. వీరితో పాటు ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న అందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. సరైన సాక్ష్యాధారాలు లేనందునే వారిని నిర్దోషులుగా తేల్చినట్లు న్యాయస్థానం పేర్కొంది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు సీబీఐ వర్గాలు పేర్కొన్నాయి.

యూపీఏ ప్రభుత్వ హయాంలో ఈ కుంభకోణం చోటుచేసుకుంది. ఆ సమయంలో డీఎంకేకు చెందిన ఎ. రాజా టెలికాం శాఖ మంత్రిగా వ్యవహరించారు. అయితే ఆయన నేతృత్వంలో జరిగిన 2జీ స్పెక్ట్రం కేటాయింపులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆరోపించింది. ఈ అవినీతి వల్ల ప్రభుత్వానికి రూ.1.76లక్షల కోట్ల నష్టం వాటిల్లినట్లు పేర్కొంది.

కాగ్ ఆరోపణలు చేయడంతో 2010లో ఎ. రాజాను అప్పటి ప్రభుత్వం పదవి నుంచి తప్పించింది. ఈ కుంభకోణంపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేపట్టింది. రాజా, డీఎంకే ఎంపీ కనిమొళి సహా 17 మంది నేతలు, కార్పొరేట్ సంస్థల అధికారులపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. 2011లో రాజాను అరెస్టు చేశారు. ఏడాది పాటు జైల్లో ఉన్న రాజా ఆ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు.

డీఎంకే సంబరాలు..

సీబీఐ కోర్టు తీర్పుపై డీఎంకే శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఈ తీర్పుతో న్యాయం గెలిచిందని, ఇది తమిళనాడు ప్రజలందరికీ సంతోషకరమైన వార్తని డీఎంకే నేతలు అంటున్నారు.

## ఇది చారిత్రాత్మక తీర్పు: స్టాలిన్



దిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2జీ స్పెక్ట్రం కుంభకోణం కేసులో టెలికాం శాఖ మాజీ మంత్రి ఎ.రాజా, డీఎంకే ఎంపీ కనిమొళిని నిర్దోషులుగా పాటియాలా సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. న్యాయమూర్తులు తీర్పు వెలువరించగానే.. కోర్టు ఆవరణలోనే రాజా భార్య, కుమార్తె సంతోషంతో ఉద్వేగానికి గురయ్యారు. విజయం ఇప్పుడు ప్రారంభమయ్యింది. రాజకీయ దురుద్దేశాలతో కొందరు ఈ కేసులో తరువాయి 2లో



## సీబీఐ నిర్ణయం సక్రమమైనదే

న్యూఢిల్లీ: 2జీ స్పెక్ట్రం కేటాయింపుల కుంభకోణం కేసులో సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై అవినీతి వ్యతిరేక పోరాట నేత, ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే ఆచి తూచి స్పందించారు. సీబీఐ కోర్టు నిర్ణయం సరైనదే. సక్రమంగానే చేసింది' అని అన్నారు. కోర్టు తీర్పుపై ఎవరూ వ్యాఖ్యానించరాదని, కోర్టు ఏ తీర్పు ఇచ్చినా అది సరైనదే అవుతుందన్నారు. కోర్టు తీర్పును మనం ప్రశ్నించడం సరి కాదన్నారు. 'కోర్టు కేవలం సాక్ష్యాలనే చూస్తుంది. నిందితులకు వ్యతిరేకంగా సాక్ష్యాలు లేకపోతే కోర్టు కూడా ఏమీ చేయలేదు' అని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం వద్ద ఇతమిద్ధమైన సాక్ష్యాలుంటే ఆ విషయాన్ని ఉన్నత న్యాయ స్థానం దృష్టికి తీసుకువెళ్లవచ్చన్నారు హజారే .

## జగన్‌కు సీఎం బాబు శుభాకాంక్షలు

అమరావతి: ప్రతిపక్ష నేత వై.ఎస్ జగన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ట్విటర్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని సీఎం కోరారు.

జగన్ జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అభిమానులు ఘనంగా నిర్వహించారు. లోటస్‌పాండ్‌లోని వైకాపా కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలు కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం నిర్వహించారు. పేదలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైకాపా నేతలు బొత్స సత్యనారాయణ, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తరువాయి 2లో



## తీర్పుపై ప్రముఖుల స్పందన..



### డీఎంకే కుటుంబానికి ఇదొక మంచి రోజు

న్యాయం జరగడం చాలా సంతోషంగా ఉంది. డీఎంకే కుటుంబానికి ఇదొక మంచి రోజు. మాపై తప్పుడు ఆరోపణలు చేసిన వారికే ఈ తీర్పే సమాధానం.- కనిమొళి

### న్యాయస్థానం తీర్పును గౌరవిస్తున్నాం



న్యాయస్థానం తీర్పును గౌరవిస్తున్నాం. నేను ఎటువంటి ప్రగల్భాలు పలకను.. తీర్పే మాట్లాడుతుంది. ఎటువంటి ఆధారాలు లేకుండా యూపీఏ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసినట్లు కోర్టు ప్రకటించింది.- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

### ఆరోపణలన్నీ అబద్ధాలే..

2జీ కుంభకోణంలో ప్రభుత్వం ఆరోపించినవన్నీ అబద్ధాలని రుజువైంది.- మాజీ మంత్రి పి.చిదంబరం తరువాయి 2లో

## ప్రశాంతంగా ముగిసిన ఆర్కేనగర్ పోలింగ్



చెన్నై: తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతితో ఖాళీ అయిన ఆర్కేనగర్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8గంటల నుంచే ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరి తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 59 మంది అభ్యర్థులు ఉప ఎన్నిక బరిలో నిలిచారు. మొత్తం 256 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగ్గా.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పారామిలటరీ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 3గంటల సమయానికి 59.29 శాతం పోలింగ్ నమోదైంది. ఈనెల 24న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం వెల్లడించనున్నారు. ఉప ఎన్నిక బరిలో అన్నాడీఎంకే అభ్యర్థిగా మధుసూదనన్, డీఎంకే నుంచి గణేశన్, స్వతంత్ర్య అభ్యర్థిగా దినకరన్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

## నేడు పార్లమెంటులో
# ట్రిపుల్ తలాక్ బిల్లు




దిల్లీ: ముస్లిం సమాజంలో వేళ్లూనుకున్న ముమ్మారు తలాక్ దురాచారాన్ని రూపుమాపి, ఆ వర్గం మహిళల వైవాహిక హక్కుకు రక్షణ కల్పించేలా చట్టాన్ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమయ్యింది. ముమ్మారు తలాక్‌కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లును శుక్రవారం పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్‌కుమార్ గురువారం తెలిపారు. గత వారం ముమ్మారు తలాక్ బిల్లుకు కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. శుక్రవారం ఈ బిల్లుపై పార్లమెంటులో చర్చ జరగనుంది. ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. ఇక ముమ్మారు తలాక్ చెప్పడం నేరంగా పరిగణిస్తారు.

ముసాయిదా బిల్లు ప్రకారం అకస్మాత్తుగా భార్యకు ముమ్మారు తలాక్ చెప్పే ముస్లిం పురుషులకు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. బెయిల్‌కు వీలులేని నేరంగా దీన్ని పరిగణిస్తారు. ముమ్మారు తలాక్ ఏ రూపంలో ఉన్నా (మౌఖికంగా, రాతపూర్వకంగా, ఈ-మెయిల్, ఎస్ఎంఎస్, వాట్సప్) చట్టవిరుద్ధంగానే పరిగణిస్తారు. ముమ్మారు తరువాయి 2లో

## హిమాచల్ సీఎంగా జైరామ్ ఠాకూర్?



సిమ్లా: హిమాచల్‌ప్రదేశ్ సీఎంగా జైరామ్ ఠాకూర్ ఎన్నుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు ఆయనకే తమ మద్దతు తెలుపుతున్నట్లు భాజపా సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగైతే హిమాచల్ సీఎంగా జైరామ్ ఠాకూర్ బాధ్యతలు స్వీకరిస్తారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన శుక్రవారం వెలువడే అవకాశం ఉంది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు గురువారం తరువాయి 2లో






## తొలిసారి ప్రసంగించబోయిన
# సచిన్‌కు తీవ్ర నిరాశ!

న్యూఢిల్లీ: భారత రత్న అవార్డు గ్రహీత, క్రికెట్ దిగ్గజం సచిన్ రమేశ్ టెండూల్కర్ తొలిసారి పార్లమెంటులో ప్రసంగించాలన్న ఆకాంక్ష నెరవేరలేదు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, పాకిస్తాన్‌లను ముడిపెడుతూ ఇటీవల ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభలో రగడ కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ సభ్యుల నినాదాల మధ్య క్రీడారంగంపై ప్రసంగించేందుకు లేచినిలబడిన సచిన్... కాసేపు నవ్వుతూ అలాగే నిలబడ్డారు. సచిన్ మౌనంగా నిలబడి వేచిచూసినప్పటికీ... ప్రధానమంత్రి రాజ్యసభకు రావాలి.. ప్రధాని క్షమాపణ చెప్పాలి అంటూ కాంగ్రెస్ సభ్యులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మాస్టర్ బ్లాస్టర్‌ను ఎంతకీ మాట్లాడేందుకు అనుమతించలేదు.

దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు... ప్రతిపక్ష ఎంపీలను శాంతింపచేసేందుకు పలుమార్లు ప్రయత్నించారు. భారతరత్న అవార్డు గ్రహీతను గౌరవించాలనీ... అంతర్జాతీయ క్రికెట్లో 100 సెంచరీలు చేసిన ఏకైక క్రికెటర్ ఆయనేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ సభ్యుల మాటలు రికార్డుల్లోకి ఎక్కడం లేదనీ... కాబట్టి అందరూ తమ స్థానాల్లో కూర్చోవాలని కోరారు. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కొద్దిసేపు రాజ్యసభ ప్రత్యక్ష ప్రసారం నిలిపివేశారు. అనంతరం సచిన్ ప్రసంగాన్ని నిలిపివేసి సభను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

క్రీడా హక్కు, భారత్‌లో క్రీడల భవిష్యత్తుపై చర్చ జరగాలని ప్రతిపాదించిన సచిన్... గురువారం తరువాయి 2లో

# ఇంటర్ స్టీల్ హాకీ ఛాంపియన్ షిప్-2017-18 రూర్కెలా స్టీల్ ప్లాంట్ టీం కైవసం

గాజువాక: ఆల్ ఇండియా ఇంటర్ స్టీల్ (స్టీల్ ప్లాంట్స్ స్పోర్ట్స్ బోర్డు)2017-18 హాకీ ఛాంపియన్ షిప్ రూర్కెలా స్టీల్ ప్లాంట్ కైవసం చేసుకుంది. గత మూడు రోజులుగా ఉక్కు నగరంలోని క్రీడా మైదానంలో జరుగుతున్న ఇంటర్ స్టీల్ హాకీ ఛాంపియన్ షిప్-2017-18 టోర్నమెంట్ గురువారం ముగిసింది. తుదిపోటీలలో బిలాయి స్టీల్ ప్లాంట్ పై 2-0 స్కోర్‌తో రూర్కెలా స్టీల్ ప్లాంట్ విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టీల్ ప్లాంట్ సి.యం.డి మధుసూదన్ పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాషంతో పాటు ఆరోగ్యానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో ఉపయోగమని అన్నారు. విన్నింగ్ టీంను, మూడు రోజుల పాటు హాకీ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర హాకీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.యం.(హెచ్‌ఆర్) ఆర్.వి.రావు, క్రీడా విభాగం అధికారి ఎం.ఎస్.కుమార్, ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్షులు గంధం వెంకట్రావు, ఏ.ఐ.టి.యు.సి ప్రధాన కార్యదర్శి డి. ఆదినారాయణ, ఎస్ఎసి, ఎస్టీసంఘం ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.




# గీతంలో గూగుల్ ఆండ్రాయిడ్ డెవలపర్ శిక్షణ

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 'గూగుల్ ఆండ్రాయిడ్ డవలపర్' పై మూడు రోజుల వర్క్‌షాప్ బుధవారం ప్రారంభం అయింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారి ఆకాష్ సిన్హా ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలోని పారిశ్రామిక రంగంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలలో పౌర సేవలకు భవిష్యత్తులో ఆండ్రాయిడ్‌లో నూతన వెర్షన్‌లను ఉపయోగించుకుంటామన్నారు. మొబైల్ యాప్‌లకు పెరుగుతున్న ప్రాధాన్యత, డిమాండ్ దృష్ట్యా యాప్‌ల తయారీపై నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా మొబైల్ యాప్‌లపై దృష్టి సారించాలన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.నాగేశ్వరరావు మొబైల్ యాప్‌లకు పెరుగుతున్న డిమాండ్‌ను, ఉపాధి అవకాశాలను వివరించారు.

# గీతం ఐఇఇఇ విద్యార్థి విభాగం స్వచ్ఛభారత్




విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అనుబంధంగా గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో స్థానిక వైఎమ్‌సిఎ ఎదురుగా గల బీచ్‌లో స్వచ్ఛ భారత్‌ను బుధవారం నిర్వహించారు.

దాదాపు 60 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని బీచ్ పరిసరాలను శుభ్రపరిచారు.

దాదాపు 15 డస్ట్‌బిన్‌లకు సరిపడా వ్యర్థాలను తొలగించారు.

విద్యార్థుల సేవా స్ఫూర్తిని డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వీరేశ్వరస్వామి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చల్లా హర్షవర్ధన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యు.వి.రత్నకుమారి, ఇసిఇ విభాగం అధిపతి డాక్టర్ పి.వి.జయశ్రీ అభినందించారు.

## చంద్రన్న భీమా బాండ్లు అందజేత



సింథియా: లబ్ధిదారులకు చంద్రన్న భీమా బాండ్లును 49వవార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిసోమేష్ అందజేసారు. గురువారం జీవీయంసీ 49వ వార్డులోని మరిడిమాంబ కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని తెదేపా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఉన్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిని చంద్రన్న భీమా పథకం ఎంతో ఉపయోగమని తెలిపారు. మొదట్లో ఈ పథకం విలువ తెలియన ప్రతిపక్ష పార్టీ విమర్శించిందని అయితే దీని విలువ తెలుసుకున్న లబ్దిదారులు చంద్రన్న భీమాలో నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇంత విలువున్న చంద్రన్న భీమా పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఓ మేడిశెట్టి కొండమ్మ, తెదేపా నాయకులు నీలాపు జోగి, కుర్రుమంగ, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న డిఎడ్ అభ్యర్థులు విశాఖలో భారీ నిరసన

విశాఖపట్నం : 2016-18 సంవత్సరం డిఎడ్ అభ్యర్థులకు వెంటనే పరీక్షలు నిర్వహించి, టెట్, డిఎస్సీకి అవకాశం కల్పించాలని, టెట్‌ను వాయిదా వేయాలని కోరుతు ఈనెల 23వ తేదీన విశాఖలోని జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు విశాఖ జిల్లా డిఎడ్ అభ్యర్థులు, డివైఎఫ్ఐ తెలియజేస్తున్నది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిఎడ్ విద్యార్థులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం. రాష్ట్రంలో వేలాది మంది డిఇడి అభ్యర్థులు టీచర్‌పోస్టులకు డిఎస్సీకి అవకాశం కోసం ఎదురు చూస్తుంటే వీరికి అనీసం మొదటి సంవత్సరం పరీక్షలు కూడా నిర్వహించకుండా తాత్సారం చేస్తున్నారు. టెట్‌కు కూడా కనీసం 2 లేదా 3 నెలలు వ్యవధి ఉండాలి.

## మొదటి పేజీ తరువాయి

### ఇది చారిత్రాత్మక తీర్పు: స్టాలిన్

రాజా, కనిమొళిని ఇరికించారు. మాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నారు. కానీ అవన్నీ ఇప్పుడు పటాపంచలయ్యాయి అని డీఎంకే పార్టీ హర్షం వ్యక్తం చేసింది.

తీర్పు వినగానే కనిమొళి ఆనందంతో కన్నీరు పెట్టుకున్నారు. ఈ కేసు విషయంలో తమ వెంట మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తీర్పుపై డీఎంకే నేత ఎం.కె.స్టాలిన్, కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, చిదంబరం, శశిథరూర్‌తో పాటు పలువురు డీఎంకే నేతలు స్పందించారు. దీన్ని చారిత్రాత్మక తీర్పుగా స్టాలిన్ అభివర్ణించారు. రాజా, కనిమొళి నిర్దోషులుగా తేల్చడంపై డీఎంకే కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. పాటియాలా న్యాయస్థానం ఎదుట బాణసంచా కాలుస్తూ, వారికి మద్దతుగా నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అటు కోయంబత్తూర్‌లోనూ పండుగ వాతావరణం నెలకొంది.

### తొలిసారి ప్రసంగించబోయిన సచిన్‌కు తీవ్ర నిరాశ!

ఈ అంశంపై ప్రసంగించేందుకు ప్రయత్నించారు. 2012లో రాజ్యసభకు నామినేట్ అయిన సచిన్ తరచూ పార్లమెంటు సమావేశాలకు డుమ్మా కొట్టడంపై పెద్దఎత్తున విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే.

### నేడు పార్లమెంటులో ట్రిపుల్ తలాక్ బిల్లు

తలాక్ చెప్పడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కి విరుద్ధమని గత ఆగస్టు 22న సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తలాక్‌ను నేరంగా పరిగణించే బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని బృందం ఈ ముసాయిదాను రూపొందించింది. ఈ బృందంలో కేంద్రమంత్రులు సుష్మా స్వరాజ్, అరుణ్‌జైట్లీ, రవిశంకర్‌ప్రసాద్, పీపీ చౌదరి ఉన్నారు.

### హిమాచల్ సీఎంగా జైరామ్ ఠాకూర్?

భాజపా కేంద్ర పరిశీలకులు నిర్మలాసీతారామన్, నరేంద్రసింగ్ తోమర్ సిమ్లాకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలంతా ఠాకూర్ వైపే మొగ్గుచూపుతున్నట్టు తెలుస్తోంది. ఠాకూర్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మరోవైపు హిమాచల్ సీఎం అభ్యర్థుల పేర్లలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పేరు కూడా వినిపిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం వెలువడిన హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా విజయం సాధించిన సంగతి విదితమే. అయితే.. భాజపా సీఎం అభ్యర్థిగా గతంలో ప్రకటించిన ప్రేమ్‌కుమార్ ధుమాల్ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. దీంతో కొత్త సీఎం కోసం భాజపా వేట మొదలుపెట్టింది.

### తీర్పుపై ప్రముఖుల స్పందన..

**ప్రధాని మోదీ వివరణ ఇవ్వాలి..**

యూపీఏపై ప్రస్తుత ప్రభుత్వం 2జీ, ఇతర కుంభకోణాలకు పాల్పడినట్లు తప్పుడు ఆరోపణలు చేసింది. దీనిపై ప్రధాని మోదీ వివరణ ఇవ్వాలి. వాళ్లు చేసిన ఆరోపణలన్నీ తప్పని ఇప్పుడు రుజువైంది.- కాంగ్రెస్ ఎంపీ కపిల్ సిబాల్

**తప్పుడు ఆరోపణలుతో ఇరికించారు..**

ఇది తప్పుడు కేసు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఈ కేసును ఆధారంగా చూపించి మాపై తప్పుడు ఆరోపణలు చేశారు. ఇప్పుడు అవన్నీ అసత్యమని నిరూపితమైంది.- డీఎంకే నేత ఆర్.భారతి

**ఎట్టకేలకు న్యాయమే గెలిచింది..**

అమాయకులను కేసులో ఇరికించారని కోర్టు నమ్మింది. ఎట్టకేలకు న్యాయమే గెలిచింది.- కాంగ్రెస్ నేత శశిథరూర్

### జగన్‌కు సీఎం బాబు శుభాకాంక్షలు

కడప జిల్లా పులివెందులలో మాజీ మంత్రి వివేకానందరెడ్డి, కడప ఎంపీ అవినాష్‌రెడ్డిలు కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# నాల్గవ రోజుకు చేరుకున్న జివిఎంసి కాంట్రాక్టర్స్ నిరవధిక సమ్మె ...



విశాఖపట్నం : తమ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోషియేషన్ సభ్యులు గురువారం ఉదయం జివిఎంసి గాంది విగ్రహం వద్ద తమ నిరసనను తెలియపరిచారు.

ఈసందర్భంగా జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు టి. విరెడ్డి మాట్లడుతూ గత నాలుగు రోజులనుండి తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరవదిక సమ్మె చేపట్టామన్నారు. ముఖ్యంగా జి.ఎస్.టి, ఇసుక కొరత ఇబ్బందులని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

సకాలంలో పెండింగ్ బిల్లులు, ఈ .ఎం .డి, ఎఫ్ .ఎస్ .డి మూడు నాలుగు సంవత్సరాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, అదే విదంగా గ్రాంట్ వర్క్స నిధులు విడుదల చేయాలని .మినిట్స్ ఆఫ్ మిటింగ్ లో జివిఎంసి కమిషనర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈసందర్బంగా ఆయన కోరారు .

కార్యక్రమంలో జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోషియేషన్ అర్గానేజింగ్ కార్యదర్శి సనపల వర్రపసాద్, ఉపాద్యక్షులు ఆర్ .సాధురావు, కోశాధికారి ఆర్ .నరసింగరావు, సి.హెచ్ రాజు, చినరాజు, జి.సత్యారావు , పి.వి.వి. నాగరాజు, పి.ఎస్ ప్రసాద్, వి.సత్యనారయణ, సి.హిచ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు అందరికి అందుబాటులో మరుగుదొడ్లు

## - కమీషనర్ హరినారాయణన్

విశాఖపట్టణం : స్వచ్ఛ సర్వేక్షన్ నిబంధనలు 2018 ననుసరించి అందరికీ అందుబాటులో మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని జివియంసి కమీషనర్ హరినారాయణన్ ఆదేశించారు. తన ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులు, ప్రజారోగ్య అధికారులు, జోనల్ కమీషనర్లతో ఆయన గురువారం సమీక్షించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ అన్ని వ్యక్తిగత మరుగుదొడ్లు శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా మరుగుదొడ్లు, కమ్యూనిటీ మరుగుదొడ్లలో అన్ని సౌకర్యాలతో బాటు స్వచ్ఛత పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిర్మాణం పూర్తయిన వివరాలను యస్.బి.యం. పోర్టల్‌లో ఉంచాలని కోరారు. ఓడిఎఫ్ నగరంగా రెండుసార్లు విశాఖనగరం ధృవీకరించబడిందని, మూడవ సారి కూడా ఓడిఎఫ్ నగరంగా గుర్తింపు పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిశంబరు 28 నాటికి పూర్తి వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛసర్వేక్షన్ నిబంధనలు 2018 ప్రకారం అన్ని అంశాలలో శతశాతం సాధించడం ద్వారా మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.



సమావేశంలో ఏడిసి(జెన్) జి.వి.వి.యస్.మూర్తి, సి.యం.ఓ.హెచ్ డా॥ ఏ.హేమంత్, అసిస్టెంట్ కలెక్టర్ మీషా సింగ్, యస్.ఇ.లు వేణుగోపాల్, రాజు, వినయ్‌కుమార్, జోనల్ కమీషనర్లు సత్యవేణి, నల్లనయ్య, చక్రధరరావు, రమణ మూర్తి, సామన్నారాయణ, ఏ.యం.ఓ.హెచ్‌లు, ఇ.ఇ. లు తదితరులు పాల్గొన్నారు.

# కైజాల అప్ పై అవగాహనా సదస్సు



విశాఖపట్నం : ఈ రోజు భీమిలి టి.డి . పి.క్యాంపు కార్యాలయం లో కైజాల అప్ భీమిలి తగరపువలస డివిజన్ ల లో నాయుకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మంత్రి గంటా. శ్రీనివాసరావు నేడు వ్యవ సాయ లబ్ధిదారులకు సబ్సిడి పై ట్రాక్టర్ల ను అందజేసేందుకు సభ ప్రదేశం పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ ఇన్ ఛార్జి వి. చిక్కా విజయ బాబు, ఎం.పి.పి.యరబాల. క్రిష్ణవేణి ,జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గాడు వెంకటప్పడు వ్యవసాయ అధికారులు ఏ డి,ఏ.ఇ, జి.వి.ఎం.సి అదికారులు, భీమిలి తగరపువలస టి.డి.పి టౌన్ అద్యక్షులు గంటా. నూకరాజు, కొప్పల రమేష్ ,భీమిలి మండల టి.డి.పి అద్యక్షులు డి.ఏ..ఎన్. రాజు ,అనిల్ ప్రసాద్ ,రవ్వ. వెంకటరావు, చిలకా నరసింగ రావు, తదితరులు పాల్గొన్నారు .

# హాజరయ్యే అవుట్‌సోర్సింగ్ కార్మికులను అడ్డుకోవద్దు


విశాఖపట్టణం : జివియంసికి చెందిన అవుట్‌సోర్సింగ్ కార్మికులు విధులను అడ్డుకోవద్దని కమీషనర్ హరినారాయణన్ పిలుపు నిచ్చారు. యం.యస్.ఎఫ్-2, యం.యస్.ఎఫ్-3లను గురువారం ఆయన సందర్శించి కార్మికులతో మాట్లాడారు. సమ్మె చేసుకొనేవారు సమ్మె చేసుకోవాలని, విధులకు హాజరయ్యే వారిని అడ్డుకోవద్దని హితవు పలికారు. ప్రజారోగ్యానికి వాహనాల డ్రైవర్లను అడ్డుకోవద్దని పేర్కొన్నారు. ఈ సందర్భముగా యం.యస్.ఎఫ్-3 వద్ద డ్రైవర్లను అడ్డుకొంటున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు సుబ్బారావు, నూకరాజులతో మాట్లాడారు. పారిశుధ్య కార్మికులను బలవంతంగా హాజరవ్వాలని ఒత్తిడి చేయడం లేదని, మీరు స్వచ్ఛందంగా హాజరైన కార్మికులు, వాహనాలను అడ్డుకోవద్దని పేర్కొన్నారు. ఐదు వేల మంది కార్మికులు సమ్మెలో ఉన్నందున స్వచ్ఛతకు భంగం వాటిల్లుతుందని సత్వరం అంటే శుక్రవారం నుండి విధులకు హాజరయ్యేలా చూడాలని సి.ఐ.టి.యు ప్రతినిధి సుబ్బారావు, నూకరాజులను కోరారు. నాయకులతో మాట్లాడి ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు సుబ్బారావు వివరించారు. కమీషనర్ సూచనల మేరకు వాహనాలన్నీ చెత్తను తరలించడానికి నగరంలోకి వెళ్ళాయి. పర్యటన



సి.యం.ఓ.హెచ్, డా॥ ఏ. హెమంత్, మూడవ జోనల్ కమీషనర్, వి.చక్రదరరావు, ఏ.యం.ఓ.హెచ్, డా॥ సుధాకర్, యం.యస్.ఎఫ్ ఇన్ చార్జిలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మండలాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన





విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఏజెన్సీ మండలాలైన పెదబయలు, ముంచింగిపుట్, హుకుంపేట, అరకు మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామ ప్రజలతో ఓడిఎఫ్‌పై గ్రామ సభలను నిర్వహించి అవగాహన కలిగించారు. అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి సూపర్‌వైజర్ అందుబాటులో లేనందున సస్పెండ్ చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్లను వాడుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ముంచింగిపుట్ మండలం దారాలలో డికెవి పథకం కింద 10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్యాస్ గోడౌన్‌ను ప్రారం భించారు.

పెద బయలు మండలంలో బొ ండపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ సభను నిర్వహించారు. డుంబ్రిగుడ మండలంలో కొల్లాపుట్ గ్రామాన్ని సందర్శించి అక్కడ నిర్మిస్తున్న ట్రైబల్ మోడల్ టూరిజం గ్రామాన్ని తనిఖీ చేశారు. అరకు మండలంలో సులభ్ కాంప్లెక్స్ కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పెదలబుడు, అరకువేలి అభివృద్ధి పనులపై సంబంధిత మండల అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ పర్యటనలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రవిపట్టం శెట్టి, ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు, డుమా పిడి కల్యాణ చక్రవర్తి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విభాగాలను ఆధునీకరించాలి

## జువాలజీ సమావేశ మందిరం ప్రారంభం

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విభాగాలను పూర్తిస్థాయిలో ఆధునీకరించడం మంచి పరిణామమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ జువాలజీ విభాగంలో ఆధునీకరించిన సమావేశ మందిర ప్రారం భోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమావేశ మందిరాన్ని పద్మావతి విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, ఏయూ జువాలజీ పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షురాలు ఆచార్య ఆర్.మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు, విశ్రాంత ఆచార్యులు అందించిన సహకారంతో సమావేశ మందిరాన్ని ఆధునీకరించడం ఆదర్శనీయమన్నారు. విభాగం పట్ల వీరికి ఉన్న ప్రేమ, గౌరవానికి ఇవి అద్దం పడతాయన్నారు. ప్రయోగశాలలు సైతం ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు విశ్రాంత ఆచార్యుల మార్గదర్శకం ఎంతో అవసరమన్నారు. వారి విలువైన సూచనలు విద్యార్థులకు మార్గనిర్ధేశం చేస్తాయన్నారు.



సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తున్న ఆచార్య మాధవి

రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ విభాగాలలో పూర్తిస్థాయిలో వసతులను కల్పించడం, సమావేశ మందిరానిన ఆధునీకరించడం జరగాలన్నారు. రూసా అందించే రూ 20 కోట్లతోవిభాగాలలో అభివృద్ధి కార్య క్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు మాట్లాడుతూ నిధుల సమీకరణ ఎంతో క్లిష్టమైనఅంశమన్నారు. ఇతర విభాగాలకు ఈ సమావేశ మందిరం ఒక నమూనాగా నిలుస్తుందన్నారు.పద్మావతి విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఏయూ జువాలజీ పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షురాలు ఆచార్య ఆర్.మాధవి, విభాగాధిపతి ఆచార్య సి.హెచ్ భారతి, ఆచార్య కె. శ్రీరాములు, ఆచార్య రామన్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచా ర్యులు, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



విశాఖ తూర్పు నియోజక వర్గం సమన్వయ కర్త వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అద్యక్షులు తైనాల విజయ కుమార్, నగర అద్యక్షులు మళ్ళ విజయ ప్రసాద్ లు హాజరు అయ్యారు. జగన్ 45వ జన్మదిన సందర్బంగా 45కేజీల కేక్ ను కట్ చేశారు. అననంతరం60 మంది రక్త దానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పీతల మూర్తి యాదవ్, విజయ చందర్, నడింపల్లి కృష్ణంరాజు, మొల్లి అప్పారావు, రామన్న పాత్రుడు, కొయ్య ప్రసాద రెడ్డి, రవి రెడ్డి, గరికన గౌరి, రాజబాబు, బాలరాజు,సువ్వాడ శ్రీదేవీ, ముగడ సురేష్ , ఫరూఖీ, వార్డు అద్యక్షులు, మహిళా నాయుకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ ఎఎస్ రావు ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య ఆలిండియా నెం.1




డా॥ ఎ.ఎస్.రావు ఒలంపియాడ్ ఎగ్జామ్స్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య రీజనల్ ఇన్‌చార్జి ఆశీబాబు

విశాఖపట్నం : తెలుగు రాష్ట్రాలలో ప్రతిష్టాత్మకంగా, అత్యంత నిబద్ధత మరియు క్రమశిక్షణతో డాక్టర్ ఎఎస్ రావు (డా. అయ్యగారి సాంబశివ రావ్) అవార్డ్స్ కౌన్సిల్ నిర్వహించే ఒలింపియాడ్ పరీక్షలలో శ్రీచైతన్య స్కూల్ అత్యధికంగా 163 (63%) సెక్షన్లతో విజయకేతనం ఎగురవేసిందని ఉత్తరాంధ్ర అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.వి. సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం వెలునడిన 30వ ఎఎస్‌రావ్ ఒలింపియాడ్ ఫలితాలలో వైజాగ్ జోన్ నుండి 34 మంది శ్రీచైతన్య విద్యార్దులు ఎంపికైనట్లు సురేష్ తెలిపారు. ఎంపికయిన విద్యార్ధినీ విద్యార్దులకు మరియు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు స్కూల్స్ అకడమిక్ డైరక్టర్ సీమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్‌నగర్, శ్రీచైతన్య పాఠశాల నందు జరిగిన అభినందన కార్యక్రమంలో శ్రీచైతన్య రీజనల్ ఇన్‌ఛార్జి వై. అశిబాబు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. భారతదేశంలోనే శ్రీచైతన్య స్కూల్ నెం. 1 స్థానంలో ఉందని ఈ ఫలితాలు మరోమారు నిరూపించాయని సీమ కొనియాడారు. అంకిత భావంతోపని చేసే ఉపాధ్యాయులవలనే ఈ ర్యాంకు సాధించగలిగామని సీమ తెలియజేశారు.

# ఘనంగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 45వ జన్మదిన వేడుకలు



మాధవధార : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 45వ జన్మదిన వేడుకలు ఉత్తర నియోజక వర్గం మాధవధారలో గల మౌళి క్యాజిల్స్‌లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మెగా రక్తదాన కార్యక్రమాన్ని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్తలు సనపల చంద్రమౌళి, సత్తిరామకృష్ణరెడ్డి, పసుపులేటి ఉషా కిరణ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా 52 మంది రక్తన్ని దానం చేశారు.

అనంతరం కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సనపల చంద్రమౌళి మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలను తెలుసు కోవడం కోసం పాదయాత్ర ద్వారా ప్రజల వద్దకు చేరుకోని సమస్యలను అడిగి తెలుసుకోని వాటి పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. పాదయాత్ర 500 లకు పైగా దాటిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బర్కత్‌అలీ, వైఎస్‌ఆర్ సిపి జిల్లా కార్యదర్శి చల్లా ఈశ్వరరావు, జిల్లా ప్రదాన కార్యదర్శి బాకీ శ్యామ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి శ్రీదేవివర్మ, యువజన విభాగం అళ్ళగణేష్, మాజి కార్పొరేటర్లు సదరం చిన్నఅప్పారావు, వల్లీ, వార్డు అధ్యక్షులు పైడి రమణ, దుప్పలపూడి శ్రీనువాసరావు, ముత్యం సూర్యారావు, గుడ్ల రమణి, కార్యకర్తలు చిరంజీవి, జాన్సీ, షేక్‌బాబ్జి, రవి, మల్లేశ్వరరెడ్డి, ఎవిఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరంలో జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అభిమానులు, నాయకులు, కార్యకర్తలు మధ్య పెందుర్తి వైసీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులు కేరింతల మధ్య ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అన్న మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని వారు ఆకాంక్షించారు. నవరత్న పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. కార్యకర్తలందరూ కలిసి కట్టుగా సైనికులులా పనిచేసి రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘన విజయాన్ని సాధించిపెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కొటాన రాము, వనం అచ్చంనాయుడు, తుంపాల అప్పారావు, కొటాన వెంకటరమణ, బి.శ్రావణ్, సురేష్, జి.రామునాయుడు, ఎల్.కేశవరావు, బి.వెంకటరావు, టి.శేఖర్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెర్రిపోతుల గ్రామాన్ని సందర్శించిన


# జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు కె.రాములు

### - బాధిత మహిళను పరామర్శ

### - దౌర్జన్యకారులను వదిలేది లేదు



విశాఖపట్నం: పెందుర్తి మండలం జెర్రిపోతుల గ్రామంలో దళిత మహిళ్లపై దాడికి గురిచేసిన ఘటన సందర్భంగా జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు కె.రాములు ఆ గ్రామాన్ని సందర్శించి బాధితురాలుని పరామర్శించారు. సంఘటనలో జరిగిన విషయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గొడవకు కారణమైన దళితులకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ దాడికి గుర్రైన మహిళకు రూ.8లక్షలు నగదును నష్టపరిహారం కింద చెల్లించాల్సిందిగా రెవెన్యూ అది కారులను ఆదేశించా మన్నారు. 25శాతం సొమ్మును రాత్రిలోగా అందించాలన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులను ఎంతటి వారినైనా వదిలేది లేదన్నారు. దాడికి గుర్రైన బాధిత మహిళకు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యం, ఆమె పిల్లలలో ఒకరికి ఉపాధి అవకాశం కల్పించాల్సిం దిగా అధికారులను ఆదేశిం చారు. బాధితురాలు విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా అన్ని విధాలుగా ఎస్‌సి కమిషన్ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు.



ఆ స్థలాన్ని వేరే వారికి అలాట్ చేయడం వల్ల ఇక్కడ దళితులకు అన్యాయం జరిగిందన్నారు. ఆ స్థలంలో జరిగిన కట్టడాలను తొలగించి దళితులకు న్యాయం చేయాలన్నారు. 40 సంవత్సరముల క్రితం ఇక్కడ 14మంది దళితులకు స్థలం యివ్వబడిం దన్నారు. ఏదైతే ఇతరులకు అలాట్ చేశారో దానిని రద్దు గావించి సత్వరమే 14మంది దళితు లకు యివ్వాలని విశాఖ రెవెన్యూ డివిజనల్ అధి కారిని సభ్యులు ఆదేశిం చారు. దళితులు ఆత్మ గౌరవంతో బతకాలన్నారు. ఈ విషయమై నిర్భయ చట్టం, ఎస్‌సి, ఎస్‌టి అట్రా సిటీ చట్టాల కింద కేసు పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పిలతో మాట్లాడి దళితులకు అన్యాయం జరిగిందని ముఖ్య కార్య దర్శికు లేఖ రాశామన్నారు. ఈ పర్యటనలో ఆర్‌డివో వెంకటేశ్వర్లు, డిసిపి రవికుమార్‌మూర్తి, తహశీల్ధార్ సుధాకరనాయుడు, డిడి సాంఘీక సంక్షేమశాఖ రమణమూర్తి,



మాజీ కార్పొరేటర్ పి.వెంకటరావు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## విజయభాను సంపాదకీయం

# ట్రంప్ విధ్వం నిర్ణయాలు

వాతావరణ మార్పును అరికట్టడానికి ఉద్దేశించిన ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలిగిన ట్రంప్ తమ దేశంలో పర్యావరణ విధ్వంసం కలిగించే నిర్ణయాలు అనేకం తీసుకున్నారు. ఎనిమిది నెలల కిందట పృథ్వీ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అనేకమంది శాస్త్రవేత్తలు ట్రంప్ విధానాలకు నిరసనగా ఊరేగింపు తీశారు. ట్రంప్ ఆర్థిక విధానాలు అమెరికా సమాజాన్ని సంక్షోభమయం చేసేవిగా ఉన్నాయి. రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత శాంతిని నెలకొల్పడానికి అంతర్జాతీయ సమాజం అనేక ఒడంబడికలను చేసుకున్నది. వీటిని ఉల్లంఘించడం మొదలైతే మళ్ళా యుద్ధ భయం ప్రపంచాన్ని వెంటాడుతుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన తాజా దేశ భద్రతా విధానం కాలం చెల్లిపోయిందే కాదు, ఆ దేశంలోని రాజకీయ పరిశీలకులను, విదేశీ విధానకర్తలను ఆశ్చర్యపరిచింది. ట్రంప్ మాటలు, చేతలకు పొంతన ఉన్నదా, ఆయన ఏమి చేయబోతున్నారనే అయోమయాన్ని మిగిల్చింది. ప్రచ్ఛన్న యుద్ధకాలం నాటి భావజాలాన్ని దట్టించుకున్న ఆయన వ్యూహపత్రం ఆయన ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా లేకపోవడం విస్తుగొలుపుతున్నది. ఇప్పటికే ముగిసిందీ అనుకుంటున్న ప్రచ్ఛన్న యుద్ధం మళ్ళా తలెత్తిందనేది ట్రంప్ భద్రతా విధాన సారాంశం. రష్యా, చైనా దేశాల వల్ల తమ దేశానికి ముప్పు ఉన్నదనీ, ఉత్తరకొరియా, ఇరాన్ వంటి పోకిరి దేశాల వల్ల కూడా ప్రమాదం ఉన్నదని ట్రంప్ అభిప్రాయపడుతున్నారు. ఇందుకోసం యూరప్ మిత్రదేశాలతో జట్టుగా వ్యవహరించాలని కూడా సూచించారు. అమెరికా భద్ర తా విధానాన్ని చైనా, రష్యా వెంటనే విమర్శించాయి. ట్రంప్ విధానం ప్రచ్ఛన్న యుద్ధకాలం నాటి భావజాలంతో ఉందని చైనా దుయ్యబట్టింది. ట్రంప్ అమెరికా ఆర్థిక ప్రయోజనాలే ప్రధానంగా వ్యవహరించ దలుచుకున్నారని రష్యా తప్పుబట్టింది. అమెరికా తన చైనాకు వ్యతిరేక వ్యూహంలో భాగంగా భారత్‌తో చెలిమి చేయాలని భావిస్తున్నట్టు ట్రంప్ విధానం మరోసారి స్పష్టం చేసింది. అమెరికా ఇటీవలి కాలంలో భారత్‌కు ప్రాధాన్యం ఇవ్వడాన్ని గమనించవచ్చు. కానీ ట్రంప్ వ్యూహంలోనే స్పష్టత లేనప్పుడు, ఈ మద్దతు భారత్‌కు భరోసాను ఇవ్వజాలదు. ట్రంప్ మాటల్లో చేతల్లో నిలకడ, నిజాయితీ లేనప్పుడు అమెరికా విధానాలకు అనుగుణంగా భారత్ తన విధానాన్ని మలుచుకోలేదు. ట్రంప్ ఎన్నో సందర్భాలలో రష్యా అనుకూల విధానాన్ని అనుసరించడమే కాకుండా, ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌ను ప్రశంసించారు. ఇటీవల సిరియాలో అమెరికా సైన్యాన్ని ఉపసంహరించుకొని రష్యాకు పెత్తనం అప్పగించారు. మధ్య ఆసియా విధానాలు కొన్ని రష్యా పట్ల మెతకగా ఉన్నాయనే విమర్శ ఉన్నది. చైనా వాణిజ్య రహదారి విషయంలోనూ భారత్ మాదిరిగా వ్యతిరేకతను ప్రదర్శించకుండా, ఆ సమావేశానికి తన బృందాన్ని పంపించారు. ఈ నేపథ్యం లో ప్రచ్ఛన్న యుద్ధం స్థాయిలో ఈ దేశాలను వ్యతిరేకిస్తారా అనేది అనుమానమే. నాటో కూటమిని ట్రంప్ నట్టేట ముంచుతున్నారని ఆయన ప్రకటనలనుబట్టి ఇప్పటికే స్పష్టమైంది. కానీ రష్యా, చైనా దేశాలను ఎదుర్కోవడానికి యూరప్ దేశాల సహకారం తీసుకోవాలని తాజా విధానంలో సూచించారు. ట్రంప్ భద్ర తా వ్యూహం గందరగోళంగా కనిపిస్తున్నప్పటి కీ, అందులోనే కొన్ని నిక్కచ్చి విధానాలు కనిపిస్తున్నాయి. ట్రంప్‌కు ఏ నియమ నిబంధన లు, విలువలు పట్టవు. అమెరికా వాణిజ్య అవసరాల కోసం దేనికైనా సిద్ధపడతారు. శత్రువులతో చేతులు కలుపుతరు, మిత్రులను పణంగా పెడుతరు. శత్రుభావం వీడి ఆర్థికరంగంలో పరస్పర సహకారంతో అభివృద్ధి చెందాలనే ఒబా మా కాలపు విధానం ఇక ఉండదు. నిరాయుధీకరణ, ప్రజాస్వామ్యం, మానవహక్కులు, అంతర్జాతీయ నియమాలు అనే పదాలు ట్రంప్ నిఘంటువులోనే ఉండవు. అమెరికా గతం లో కుదుర్చుకున్న ఒడంబడికలకు వేటికీ కట్టుబడి ఉండరు. పాత వాణిజ్య ఒప్పందాలన్నీ పాతర పెడుతరు. అమెరికా ఫస్ట్ అనేది ఏకైక విధానం. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక విధానాల మార్పు నేపథ్యంలో పాలకులు వ్యాపారవర్గానికి పెద్ద పీట వేస్తున్నారు. ప్రజలపై పన్నులు విధిస్తున్నారు. సంక్షేమ విధానాలకు కోత పెడుతున్నరు. ఈ క్రమంలో ప్రజలలో అసంతృప్తి ప్రబలి ఆందోళనలు రేకెత్తడం సహజం. ఈ ఆగ్రహాన్ని ఇతర సమాజాల మీదికి మళ్లించడానికి జాత్యహంకారాన్ని రెచ్చగొట్టే ధోరణి యూరప్‌లో ఎక్కువైంది. ఇటీవలే ఆస్ట్రియాలో కూడా జాత్యహంకారులదే పైచేయి అయింది. ట్రంప్ కూడా దేశ ఆర్థిక సమస్యలను అధిగమించడం పేరుతో జాత్యభిమానాన్ని రెచ్చగొట్టదలుచుకున్నారనే అభిప్రాయం కలుగుతున్నది.

# లెబెన్‌షిల్ఫ్‌లో సాయిగణపతి కళాశాల 'వైబ్స్' బృందం పుస్తక వితరణ



ఆశ్రమంలోని పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న వైబ్స్ బృందం

విశాఖపట్నం : ఆనందపురంలోని ప్రముఖ సాయిగణపతి ఇంజనీరింగ్ కాలేజి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగపు 'వైబ్స్' అసోసియేషన్ వారు అప్పుఘర్‌లోని లెబెన్‌షిల్ఫ్ ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడ ఆశ్రమంలో ఉంటూ చదువుకుంటున్న అనాధ, పేద, దివ్యాంగ విద్యా ర్థులను కలిశారు. ఆశ్రమంలో నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో భాగంగా వారు పిల్లలతో ఆటలు ఆడారు. ఆశ్రమంలోని పిల్లలు ఎంతో చురుకుగా 'వైబ్స్' బృందం నిర్వహించిన పలు విద్యా సంబంధిత, ఆటపాటల పోటీల్లో పాల్గొ న్నారు. ఆశ్రమంలోని పిల్లలందరికీ వైబ్స్ బృందం స్నాక్స్, డ్రాయింగ్ పుస్తకాలు, నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, క్రేయాన్లు, బొమ్మలు పలు వస్తువులు పంచారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులందరి సహాయ సహకారాలతో 'వైబ్స్' బృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని బృంద సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. మురళీ కృష్ణ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు పి.జానీఖాన్, టి. జ్యోతి, ఆది గణేశ్వరి, కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగాధిపతి రమేష్‌నాయుడు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఆర్.గాయిత్రి, కళాశాల ఏఓ వాణి, 'వైబ్స్' బృంద సభ్యులు రవి, గణేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఎస్. వేణుగోపాల్ ఈ కార్యక్రమం చేపట్టిన వైబ్స్ బృందాన్ని అభినందించారు.

# 'జీవన నైపుణ్యాలు' అనే అంశం మీద అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం : ఐక్యరాజ్య సమితి యొక్క యునిసెఫ్ విభాగం, జాతీయ సేవా పథకం ద్వారా 'జీవన నైపుణ్యాలు' అనే అంశం మీద నాలుగురోజుల అవగాహన కార్యక్రమాన్ని మిసెస్ ఎవిఎన్. కళాశాలలో ప్రోగ్రాం అధికారులైన కె.ఇందిర, సిహెచ్.మల్లిక ఈనెల 19న ప్రారంభించారు. మూడవరోజు కార్యక్రమంలో యునిసెఫ్ మరియు ఏయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటరు అయిన డా.వై.రమేష్‌బాబు, 'జీవన నైపుణ్యం' అనే అంశం మీద ప్రత్యేక విషయ ప్రసంగం చేసి, ప్రస్తుత కార్యక్రమ పనితీరుని పర్యవేక్షించి పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేసి, ప్రోగ్రామ అధికారులను ప్రశంసించారు. శుక్రవారం ముగింపు కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇ.అన్నపూర్ణ, డా.సిహెచ్.శ్రీనివాసురావు ఆధ్వర్యంలో జరగనున్నది.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### రాజాం యండీవో వెంకటేశ్వరరావు

రాజాం : ఉచిత వైద్య శిబిరాలు పేదలకు అవసరమని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని రాజాం యండీవో బలివాడ వెంక టేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల రాజాం మండలం శ్యాం పురం గ్రామంలో రాజాం ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహిస్తున్న సేవా శిబిరంలో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని స్థానిక యండీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా గ్రామాలలో కూడా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నదని, వీటిని అనేక ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఇందులో వైద్య సేవలందించేందుకు పలు విద్యార్థి సంఘాలు, సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థలు (ఎన్ఎస్-ఎస్, లయన్స్ క్లబ్) వివిధ రకాల సేవలందించేందుకు ముందుకు వస్తున్నాయి. వారు అందిస్తున్న సేవలను ప్రజలు విరివిగా ఉపయోగించుకుని రోగాలబారినుండి విముక్తులు కావాలని యండీవో పేర్కొన్నారు. రోగగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేయడమే కాకుండా శస్త్రచికిత్సలకు అవసరమైతే పట్టణంలో పలు ఆసుపత్రుల సర్వీసులను సూచిస్తున్నారు. సుమారు 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేదవ్యాస్, ఎన్ఎస్ఎస్ పీవో యు. జగదీశ్ కుమార్, అధ్యాపకులు జనార్ధనరావు, ధర్మారావు, మధుసూదనరావు, గ్రంథాలయాధికారి ఉమామహేశ్వరరావు, సర్పంచ్ ఎల్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### 'గురజాడ కవిత్వాలు ఇలా ఉంటే బాగుండును'

అంత లాభం సొంతం చేసుకొని
పొరుగువానిని పాతిపెట్టు
దేశాభిమానం నాకు కలదని
ఒఠి మాటలు చెప్పుకోవోయ్...
దేశమంటే మనిషి కాదని
నోట్లతో ఓట్లు కొంటు
దేశాన్ని దోచుకోవోయ్
దోచుకున్నది విదేశాలలోకి
నీ తనయుల చెంతకు చేరవేయు...
ప్రజా సేవ అని పేరు పెట్టు
బీదల పేరిట పథకాలు పెట్టు
బీద ప్రజల కడుపు కొడుతూ
పెద్దలంతా గెద్దల్లాగ
దొరికిందంతా దాచుకోండోయ్
దొరికినదల్ల దోచుకుంటు
సెంటు భూమిని కొనుక్కుంటు
వంద ఎకరాలు ఆక్రమించు
గట్టిగా అరిచిన వానిని 'నక్సలైట'ని ముద్రవేయి
జాతులన్నియు ఒకటేనంటు
స్వంత జాతిని పెంచుకోవోయ్
పదవులన్ని అందరి వంటు
నీ కులపోళ్లకే చేరవేయి
కాపువాడని, కమ్మవాడని
వెలమనాడని, వేశ్యవాడని
మాలవాడని, మాదిగవాడని
వేశ్యవాడని, వైశ్యవాడని
జాతులన్నింటిని విడగొట్టవోయ్
ప్రజాస్వామ్యం ముసుగులోన
ప్రజా ప్రతినిధులే దొంగలైతే
ప్రజలు 'చెప్పులు' తీసే రోజు
ముందు, ముందుందని మరువబోకోయ్

...కవితా రచన
ప్రొ.అప్పాజి భగవాన్

# పంచాంగం

మాసం : ధనుర్మాస ; తిథి : చవితి రా.6.53; శ్రవణం సా.4.44; వ.రా.9.01ల 10.44.

శుక్రవారం 22-12-2017

**మేషం:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. వైద్యులకు శస్త్రచికిత్సలలో ఏకాగ్రత మెళకువ చాలా అవసరం. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయ స్కరం. **వృషభం** :వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. స్త్రీలకు దైవ, పుణ్యకార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సోదరి, సోదరులతో ఉల్లా సంగా గడుపుతారు. దైవ దర్శనాల వల్ల మాన సిక ప్రశాంతత లభిస్తుంది. ఆత్మస్థైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. **కర్కాటకం** : బ్యాంకుల్లో మీ పనులకు స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఇతరులకు వాహనం ఇవ్వటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అకాల భోజనం, విశ్రాంతి లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. స్థిరాస్తి విక్రయానికి ఆటంకాలు తొలగిపోగలవు. చెప్పుడు మాటలకు ప్రాధాన్యమివ్వటం మంచిది కాదని గ్రహించండి. **సింహం** : సినిమా, సంగీత, నృత్య కళాకారులకు సన్మానాలు వంటివి జరుగుతాయి. స్త్రీలకు టి.వి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందు తాయి. **కన్య** : మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు అయిన వారి ఆరోగ్యం కలవర పరుస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో బిజిగా ఉంటారు. బ్యాంకు వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. రుణాలు , చేబదుళ్ళు ఇచ్చే విషయంలో జాగ్రత్త వహించండి. **తుల** : స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తితో పాటు అవ కాశాలు కలిసిరాగలవు. రుణం తీర్చి తాకట్టు వస్తువులను విడిపిస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. **వృశ్చికం** : స్త్రీలకు నరాలు, పొట్టకాళ్ళకి సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఆత్మవిశ్వాసంతో యత్నాలు కొనసాగించటం మంచిది. పెద్దలను, ప్రముఖులను కలుసుకొని వారికి బహుమతులు అంద జేస్తారు. **ధనుస్సు** : రవాణా, ఎక్స్‌పోర్ట్ రంగాల్లో వారు పనివారివల్ల ఇబ్బం దులకు గురవుతారు. వ్యాపారాల్లో పోటీని తట్టుకుంటారు. మీ కార్యక్రమాలలో స్వల్ప మార్పులుంటాయి. ఏదైన వస్తువు కొనుగోలుకు షాపింగ్ చేస్తారు. మీ సంతానం కోసం ధనం బాగా వెచ్చిస్తారు. కాంట్రాక్టర్లకు ఏకాగ్రత లోపం వల్ల చికాకులు తప్పవు. **మకరం** :ఆర్థిక పరిస్థితి అనుకున్నంత సంతృప్తిగా సాగదు. స్త్రీలకు బంధు, మిత్రులతో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. రాజకీయా లలోని వారికి సమస్యలు తలెత్తుతాయి . **కుంభం** : వృత్తి ఉద్యోగాల్లో తలెత్తిన ఆటంకాలు తొలగి పోగలవు. దైవ సేవ, పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపా ధ్యాయులకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకున్నంత సాఫీగా సాగవు. **మీనం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. విదేశీ యానం కోసం చేసే యత్నాల్లో స్వల్ప చికాకులు ఎదుర్కొంటారు.

# నూతన పాలకమండలి నియామకం



విశాఖపట్నం : షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆశీర్వచనములతో హైదరాబాద్‌లోగల శ్రీ శారదా పీఠ పాలిత ఫిలింనగర్ దైవ సన్నిధానం ధూపదీప నైవేద్యాలతో నిత్యం విరాజిల్లుతుండాలని కోరుతూ స్థానికంగా అక్కడ ఆలయానికి నూతన పాలక మండలిని నియమించడం జరిగింది. ఈ పాలక మండలి ఆధ్వర్యంలో శారదాపీఠంలో మాతకు మాసోత్సవాలు, వార్షికోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, పక్షోత్సవాలు, పండగలు విశేషంగా నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. ఈ దేవాలయం నిత్యకల్యాణం పచ్చతోరణంగా దేదీప్యమానంగా ఉండాలనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలిగించకూడదని పాలక మండలికి సూచించారు. ఈ పాలక మండలిలో చైర్మన్‌గా ఎం. మురళీమోహన్, ఎంపీ., సెక్రటరీగా ఎం. కుటుంబరావు, ట్రెజరర్‌గా వెంకటలక్ష్మి, జాయింట్ సెక్రటరీగా కాజా సూర్యనారాయణ, కమిటీ సభ్యులుగా కొణెదల సురేఖ, చాముండేశ్వరినాథ్ మరియు రఘురామకృష్ణరాజు తదితరులతో కూడిన 15 మంది సభ్యులతో కూడిన నూతన పాలకమండలిని స్వామి వారి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో నియమించారు. ఈ కార్యక్రమంలో శ్రీచరణులతో పాటు విశాఖ శారదాపీఠం ధర్మాధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడీసీఎల్‌లో క్రిస్మస్ సంబరాలు





విశాఖపట్నం : ఏపీఈపీడీసీఎల్‌లో ఉద్యోగులు గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర పేర్కొన్నారు. గురువారం సంస్థ కార్యాలయంలో ఆయన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం జీసస్ తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. జీసస్ అందించిన సందేశం మన అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు క్రీస్మస్ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టివిఎస్ చంద్రశేఖర్, బొడ్డు శేషు కుమార్, సిజిఆర్ఎఫ్ చైర్మన్ దుంపల ధర్మారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. రమేష్, ప్రసాద్, సిజిఎంలు పివివి సత్యనారాయణ, ఆర్. శ్రీనివాసరావు, వి. విజయలలిత, ఓ. సింహాద్రి, కె. సూర్యభాస్కరరావు, కె. ప్రసాద్, పిఎస్ కుమార్ మరియు కార్పొరేట్ కార్యాలయ ఉద్యోగులంతా పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

కొయ్యూరు : మండల కేంద్రంలో అల్లూరి కళామందిరం ఆవరణలో వైఎస్.జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా కార్యకర్తలు ఆ పార్టీ నేతలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆ పార్టీ నేతలు గవర్ధనగిరి మాట్లాడుతూ వైఎస్ ఆశయాలను నెరవేర్చాలని పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా ఉండేందుకు జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రాజేంద్రపాలెం ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ మండల అధ్యక్షులు సూరిబాబు, గాడి సత్తిబాబు, మండల యూత్ అధ్యక్షులు హుస్సేన్, రామకృష్ణ, గాంధీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

రాజాం: న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మెచేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని సిఐటియు డివిజన్ కార్యదర్శి సిహెచ్. రామ్మూర్తినాయుడు అన్నారు. నగర పంచాయితీ కార్యాలయం ఎదుట పారిశుధ్ధ్య కార్మికులు గత మూడు రోజులుగా చేపడుతున్న దీక్షా శిబిరాన్ని ఈ సందర్భంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పారిశుధ్ధ్య కార్మికులు సమ్మె చేసినప్పుడు వారి కోరికలు తీరుస్తామని హామీఇచ్చి సమ్మెను విరమింప జేసి ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆ.యన ప్రశ్నించారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ప్రభుత్వం స్పందించి న్యాయమైన కోర్కెలు తీర్చాలని పారిశుధ్ధ్య కార్మికులు నినాదాలు చేస్తూ పాలకొండ జంక్షన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్ధ్య కార్మిక సంఘ నాయకులు శంకరరావు, లక్ష్మి, కృష్ణ, రాజేష్, ఎన్. శ్రీను తదితరులున్నారు.

# కిశోర బాలికల అభివృద్ధికి ప్రణాళికలు

విజయనగరం : కిశోర బాలికల అభివ ృద్ధికి ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి లక్ష్మణరావు అన్నారు. గురువారం విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమతా సొసైటీ సంయుక్తంగా స్థానిక హొటల్ లో నిర్వహించిన కార్యశాలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖలోను బాలికలతో కలిసి పనిచేయవలసి ఉంటుందన్నారు. బాలికలపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు. బాలికలకు వ్యత్యాసం కనబరచకూడదన్నారు. బాలిక భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానకి అందరి సహకారం అవసరమన్నారు. ఎపి మహిళా సమతా సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ కె. వాణి మాట్లాడుతూ కిశోర బాలిక సంక్షేమానికి ఎపిమహిళా సమతా సొసైటీ దత్తిరాజేరు, గుర్ల, నెల్లిమర్ల, గజపతినగరం మండలాల్లో పనిచేస్తోందన్నారు. సంస్థ బాలికల విద్యాభివ ృద్ధి, ఆరోగ్యం, పోషకాహారం పై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ సమావేశం లో వమోజన విద్య ఉపసంచాలకు అప్పారావు, మండల విద్యా శాఖాధికారులు, వివిద స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పైడిమాంబ ఆలయంవద్ద మొక్కలు నాటే కార్యక్రమం



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గల పైడిమాంబ ఆలయం వద్ద గురువారము మెక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సినిమాహాల్ జంక్షన్ వర్తక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పరవాడ సర్పంచ్ చుక్క రామునాయుడ, వైసిపిసెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు, పరవాడ ఎమ్పిటిసి సిరపురపు అప్పలనాయుడు మరియు పరవాడ గ్రామపెద్దలు పైల సన్యాశిరావు మాష్టర్ హజరై వారిచేతులు మీదుగా ఈమెక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెడ్డిశ్రీనువాసు రావు, పైల హరేష్, చుక్క సన్యాశిరావు వర్తక సంఘం అధ్యక్షులు అదేశ్వరావు ప్రెసిడెంట్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ జి.శ్రీను, కంకటాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# 38వవార్డులో వైఎస్.జగన్ జన్మదిన శుభాకాంక్షలు



మాధవధార : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా 38వ వార్డు మసీదు జంక్షన్‌లో కేక్‌ను కట్ చేసి మందికి 38వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బొడ్డు ఎరునాయుడు పంపిణి చేశారు. 200 మందికి పైగా అసంఘటిత కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పండ్లును పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైఎస్.జగన్మో హన్‌రెడ్డిని ముఖ్య మంత్రి చేయాలని కోరారు. ప్రజలు సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టారని అన్నారు.

ఈ కార్యక్రమంలో 38వ వార్డు యువజన విభాగం అధ్యక్షులు అయినింటి రవి కుమార్, మహిళా అధ్యక్షులు బి.సర స్వతి, ఎస్‌సి అధ్యక్షులు టి.బాబు, జానకీరామ్, బి.సూరి, హుసేన్, నజీర్, బెంజిమేన్, పెద్దరమణయ్య, చిన్న రమణయ్య, డిల్లిరావు, డి.మోహన్, జి.వేంకటరావు, అధిక సంఖ్యలో అసంఘిటిత రంగ కార్మికులు పాల్గొన్నారు.

# మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### గ్రామ స్వరాజ్య సమితి జిల్లా కోఆర్డినేటర్

కొయ్యూరు : మహిళా సాధికారిత ద్వారా సమాజంలో హక్కులను గ్రామస్వరాజ్య సమితి ద్వారా సాధించుకోవచ్చునని గ్రామ స్వరాజ్య సమితి జిల్లా కోఆర్డినేటర్ వి.దివ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో వెలుగు కార్యాలయంలో ఏపిఎస్ఐఆర్‌డి, యూఎస్ ఉమన్ కలిసి మండలంలో పలు గ్రామాల నుండి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శులతో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వి.దివ్య మాట్లాడుతూ దేశంలో అమలులో ఉన్న వివిధ చట్టాలు, శాసనాలు ప్రభుత్వ విధానాలు కార్యక్రమం ద్వారా జెండర్ సమానత్వాన్ని సాధించుటకు గల అవకాశాలు గుర్తించి అందుకు తగిన విధంగా స్పందించి ప్రభుత్వ సంస్థ స్థానిక ప్రభుత్వంల సామర్థ్యాలను పెంపొందిచడం ద్వారా జెండర్ రెస్పాన్స్ గవర్నెన్స్‌ను కొనసాగించుటకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల గ్రామ స్వరాజ్య సమితి కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న గ్రామ స్వరాజ్య సమితి జిల్లా కోఆర్డినేటర్ వి.దివ్య

# ఘనంగా జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న ధర్మశ్రీ

రోలుగుంట : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రతిపక్ష నేత వైయస్.జగన్మోహనరెడ్డి 45వ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలో కుసర్లపూడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పాల్గన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లోని 400 మంది విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. దీనికి బూత్ స్థాయి కార్యకర్తలు జగన్‌ను రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేసేందుకు నడుం బిగించాలన్నారు. అలాగే ఆయన ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేస్తున్న ప్రజాసంకల్ప యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడ్డు అప్పలనాయుడు, గొర్లె చెల్లమ్మనాయుడు, పోతల శ్రీనివాసరావు, సబ్బవరపు పెద్దినాయుడు, మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వల్ల రైతులు కష్టాలకు విముక్తి కలిగినట్లునని అన్నారు. దళారులకి విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలతో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. సొసైటీ తరపున రైతులకు వెంటనే నగదు చెల్లిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డిజిఎం అశోక్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు, ఉపాధ్యక్షుడు బొడ్డేటి మహాలక్ష్మినాయుడు, కార్యవర్గ సభ్యులు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు ఎం.మహాలక్ష్మినాయుడు, గండి దేముడు, శరగడం శంకరరావు, బుచ్చిరాజు, కొటాన అప్పారావు, వడిశల రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

## పాఠశాలలో మరమ్మతులు, సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలి

### ఎంపిపి సుకల రమణమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సుకల రమణమ్మ

నర్సీపట్నం : మండలంలో పాఠశాలల మరమ్మత్తులు, సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపిపి సుకల రమణమ్మ ఆదేశించారు. గురువారం ఎంఇఒ కార్యాలయంలో మండలంలో ఉన్నటువంటి హైస్కూల్, మండల పరిషత్ పాఠశాలల ప్రధానోపాద్యాయులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక మంత్రి అయ్యన్న పాత్రుడు నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి రూ.23కోట్ల నిధులు మంజూర య్యాయని తెలిపారన్నారు. ఏఏ పాఠశాలలో ఏఏ అవసరాలు కావాలో తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంఇఒ సాయిశైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

## చమ్మచింతలో జగన్ జన్మదిన వేడుకలు

నాతవరం : మండలంలో చమ్మచింత గ్రామంలోని వైయస్సార్ సిపి అధినేత, ప్రతి పక్ష నాయకుడు వైయస్.జగన్ పుట్టిన రోజు వేడుకలను డాక్టర్ లక్ష్మీకాంత్ సేవా సంఘం అధ్యక్షులు వై.సందీప్ ఆధ్వర్యంలోని ఘనంగా నిర్వహించి భారీ కేక్ కట్ చేశారు. గ్రామంలో ఉన్న పేద విద్యార్థులకు పుస్తకాలు, రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ జగన్ అంటే జనం అభిమానించే నాయకు డన్నారు. జగన్ 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి అవడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నానాజీ, దివాణం, కె.సతీష్, శివాజీ ఉన్నారు.

## ఘనంగా వైయస్.జగన్ జన్మదిన వేడుకలు



నర్సీపట్నం : వైయస్. జగన్ జన్మదిన వేడుకలు నర్సీపట్నంలో వుడా రెసిడెన్సిలో నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా గణేష్ రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారన్నారు. వారి కష్టాలను దగ్గరుండి తెలుసుకునేందుకు జగన్ ప్రజాసంకల్ప యాత్ర చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నర్సీపట్నం మండల రూరల్ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, వైసిపి కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, నాయ కులు గుడిబండ నాగేశ్వరరావు, వైసిపి లీగల్ అక్వజరీ బుల్లిదొర, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోలుగుంట ఇన్‌చార్జి తహసీల్దార్‌గా చైనులు

రోలుగుంట : రోలుగుంట ఇన్‌చార్జితహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ చైనులు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పని చేస్తున్న అప్పల నాయుడు నెల రోజుల వరకు సెలవులో ఉండటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి.
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
98487 31118

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు

### మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ

యలమంచిలి రూరల్ : పట్టణంలో నిషేదిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న దుకాణాలపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వేగి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలో నిషేదిత ప్లాస్టిక్ కవర్లు వినియోగించినా విక్రయించినా చర్యలు తప్పవన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనకు అందరూ సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో 8 మంది వ్యాపారులకు సుమారు 18వేల రూపాయలు అపరాధ విధించారు. రెండోసారి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ఉన్నారు.

## కొండచీపుళ్లకు బదులు ఈనెలు కొనుగోలు

### చింతపల్లి జిసిసి డిఎం పార్వతమ్మ

కొయ్యూరు : కొండచీపుళ్లకు బదులుగా ఈనెలను కొనుగోలు చేసేందుకు నిర్ణయించినట్లు కొయ్యూరు ప్రత్యేకాధికారి, చింతపల్లి జిసిసి డివిజన్ మేనేజర్ పార్వతమ్మ తెలిపారు. ఇంత వరకు చీపుళ్లను కొనుగోలు చేస్తున్న సంస్థ మొదటిసారిగా ఈనెలను కొనుగోలు ప్రారంభించిందని తెలిపారు. పావు కిలో ఈనెలకు రూ.35కు కొనుగోలు చేస్తామన్నారు. ఎఫెక్స్ కమిటీ నిర్ణయించిన ప్రకారం కాఫీ పాచ్‌మెంట్‌ను కిలో రూ.85కు, చెర్రికి రూ.43, రొబస్టాకు రూ.40 చెల్లిస్తున్నారు. తర్వాత ధర పెరిగితే ఆ సొమ్మును రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. చింతపల్లి డివిజన్‌లో రెండు వేల మెట్రిక్ టన్నుల కాఫీ గింజలు కొనుగోలు చేయాలని ఎండి నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. మూడు బృందాలుగా నేరుగా రైతుల నుంచి పిక్కలను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. సొమ్ము రైతుల చేతికి ఇవ్వడం లేదని, ఆన్‌లైన్ ద్వారా వారి ఖాతాల్లో చేస్తామన్నారు. కిందటి సంవత్సరం చింతపల్లి నుంచి కాఫీ రైతులకు రూ.75లక్షలు రుణాలుగా ఇస్తే రూ.54లక్షలు రికవరీ అయ్యాయని, ఈ ఏడాది రూ.69లక్షలు ఇచ్చామన్నారు. గూడెంలో రూ.20లక్షల రుణాలు ఇచ్చామని, ఇంకా ఆరు లక్షలు రికవరీ కావలసి ఉందని చెప్పారు. రైతులకు ఇస్తున్న రుణాల మొత్తాన్ని పెంచాలని ఎండిని కోరుతామన్నారు.

**IN THE HONOURABLE COURT OF JUDGE FOR ADDITIONAL FAMILY COURT AT VISAKHAPATNAM.**

**O.P.1005/2017**

**Between:**
**Sri Ch.Girish** ...Petitioner
**And:**
**Smt.G.Revathi** ...Respondent

**NOTICE**

**To**
**Smt.G.Revathi, Wife of Sri Girish,**
**D/o Narasinga Rao, Hindu, no occupation,**
**residing at Door No.53-16-40/2,**
**Near Ramalayam, Maddilapalem,**
**Visakhapatnam.**

The above O.P. is filed against you for dissolution of your marriage with the petitioner by a decree of divorce and stands posted to **08-01-2018.** You are hereby called upon to appear on **08-01-2018** either in person or through your advocate of the said date by **10-30 a.m.** failing which the matter will be proceeded against in your absence.

**B.KUSUMA SREE,**
**Advocate,**
**47-11-13,**
**Dwarakanagar,**
**Visakhapatnam.**

## ఘనంగా కనకాలతాతయ్య జయంతి



యానాం : యానాం విలీన ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే కనకాల తాతయ్య జయంతి వేడుకలను యానాంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక రాజీవ్‌గాంధీ బీచ్‌లోని కనకాల తాతయ్య విగ్రహానికి మునిసిపల్ కమీషనర్ వి గౌరి సరోజిని ప్రభుత్వ ఆసుపత్రి డిడి ఎంవిఎస్ ప్రసాద్, సీనియర్ న్యాయవాది కనకాల రాందాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫ్రెంచి పాలననుండి యానాంను భారత దేశంలో విలీనంచేయడానికి ఆయన ఎంతో కృషిచేశారని చేసిన సేవలను సందర్భంగా వ్యక్తులు వినిపించారు. నివాళులర్పించినవారిలో సిఐ కైదీయాజం, సమాచార అధికారి కాళ సత్యనారాయణ, ఎంఆర్ ఖాన్, ఎఎస్ఐ ఎస్ నూకరాజు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ క్రిస్టమస్ వేడుకలు

యానాం : స్థానిక కొత్తబస్‌స్టాండ్‌లోని మున్సిపల్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో జరిగిన క్రిస్టమస్ యూత్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభు దయవలన ప్రజలకు చక్కని సేవలు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయగలుగుతున్నామన్నారు. ప్రజల ఆధరణ, ఆశీస్సులు ఉండటం వలనే ఇది సాధ్యం అవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రభలందరికి క్రిస్టమస్ శుభా కాంక్షలు తెలిపారు. సినీనటుడు ఎమ్మెల్యే బాబుమోహన్ సినీ కథానాయకుడు అంతర్జాతీయ సువార్త ప్రసంగికుడు రాజాతో కలిసి క్రిస్టమస్ కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా బాబుమోహన్ మాట్లాడుతూ ఏమిలేని స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగడానికి దేవుడు కృపవలనే సాధ్యమయ్యిందన్నారు. ప్రభువును నమ్ముకున్నవారికి యెల్లవేళ్ళలా మంచి జరుగుతుందన్నారు. అనంతరం దయవ వర్తమానికుడు బ్రదర్ రాజా ప్రసంగించారు. ఎంఆర్ స్టిఫెనసన్ చక్కటి గానంతో ఆహుతలను అలరించారు. ఈ కార్యక్రమంలో ఉదునూరి సతీష్‌రాజు, తోట రాజు, డి. సుధాకార్, చెల్లి గోపీనాథ్, పలువురు ప్రసంగించారు. ఈ సందర్భంగా భారీఎత్తున బాణాసంచా కాల్పులు నిర్వహించారు.

## ఘనంగా జగన్ మోహనరెడ్డి జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : భీమునిపట్నం పాత బస్ స్టాండ్ వద్ద వై.సి.పి. యువజన పార్టీ నాయకులు జగ్గుపల్లి. ప్రసాదరావు ఆద్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి 45 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణి చేశారు. అనంతరం భీమిలి గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు , రొట్టె, పాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి.పార్టీ ప్రదాన కార్యదర్శి అల్లిపిల్లి.నరసింగరావు నాయకులు చిల్ల .కరుణాకర్ రెడ్డి, చిల్ల .బాస్కర్ రెడ్డి,బి.సి.సెల్. అద్యకులు వాసుపల్లి. కొండ బాబు, యువజన పార్టీ ప్రధానకార్యదర్శి గుండాసు. మధునాయుడు, ఎస్.సి.సెల్ అద్యకులు జి.అప్పలరాజు, జిల్లా కార్యదర్శి కదిరి.ఎల్లాజీ, మాజీ కౌన్సిలర్ ఎం.ఎస్.కె.ఆంజనేయులు, జి.వి.రమణ, చెల్లూరు, గౌరినాయుడు, కె.నాగేంద్ర, పి.ఎర్రయ్య రెడ్డి , బోని.సంజీవరావు, ఎన్. రామి రెడ్డి , పి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు. చిన్నబజారులో వై.ఎస్ ఆర్ విద్యార్ధి విబాగం ఆద్వర్యంలో వై.సి.పి. టౌన్ పార్టీ అధ్యక్షులు అక్రమాని వెంకటరావు కేక్ కట్ చేసి కార్యకార్తలకు పంపిణి చేశారు. ఇందులో జేరు. వెంకట్ రెడ్డి, వై.ఎస్ ఆర్ విద్యార్ధి విబాగం. స్టేట్ కార్యదర్శి ఆర్ .ప్రభాకర్ నాయుడు, విద్యార్ధి విబాగం అధ్యక్షులు గరికిన వెంకట్, వై.అప్పారావ , మరుపల్లి.రాము, మొకర. శ్రీను, ఎల్.సంతోష్ , కాసరపు.ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## 26 వార్డులో జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : వై.సి.పి అధినేత జగన మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకుల కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో గల 26 వార్డులోని వివిధ పాఠశాల విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి. కొండా రాజీవ్ గాంధీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసారు అనంతరం పిల్లలకు పళ్లరసం, బిస్కట్స్, చాక్లేట్స్ పంచి పెట్టారు. హ్యాపీ బర్త్డే జగన్ అన్న అంటూ పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ పిల్లలు దేవుడితో సమానం అంటారు పెద్దలు కాబట్టే రాష్ట్ర ప్రజల బాగుకోసం ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్న జగన్ అన్నకు దైవ అశీసులు ఉండాలని తలచి దేవుడిలాంటి పిల్లల మధ్యనే ఆయన జన్మదిన వేడుకులు నిర్వహించామని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు చల్ల ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో విజయ్, రెడ్డి శ్రీను, అప్పన్న, బాదంపూడి వాసు, రెడ్నం మహేష్, చల్లా రాజు, బండి దేముడు, గాడి రాజు , దుర్గ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సిబ్బందిని పంపించాలి

యానాం : పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి మంత్రివర్గ సభ్యులు ఎమ్మెల్యేలకు ఇస్తున్న ఆదేశాలు ముందుగా ఆమె అమలుచేసి ఇతరలకు ఆదర్శంగా నిలిస్తే బాగుంటుందని పార్లమెంట్ సెక్రటరేట్‌గా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే కె. లక్ష్మీనారాయణ సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేల వద్ద డిప్యూటేషన్‌పై ఇతర శాఖల నుంచి వెళ్ళి పనిచేస్తున్న ఉద్యోగులను వెనక్కి రప్పించాలని గవర్నర్ కిరణ్‌బేడి గత నెల ఆదేశాలు జారీచేశారు. ఇలా ప్రజాప్రతినిధులు వ్యవహరించడం పాలనా పరమైన అవినీతిగా కిరణ్‌బేడి తన ఉత్తర్వులో పేర్కొన్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఉద్యోగులను తక్షణమే వెనుకకు రప్పించాలన్నారు. దీనిపై లక్ష్మీనారాయణ స్పందిస్తు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదీనంలోని రాజనివాసులో పనిచేయడానికి 29 మంది ఉద్యోగులు ఉండగా మరో 25 మందిని ఇతర శాఖల నుండి రప్పించి అనేకయేళ్ళుగా పనిచేయిస్తున్నారని ఆమె అదనపు సిబ్బందిని పంపిస్తే తాము తక్షణమే తమ వద్ద పనిచేస్తున్న డ్రైవర్‌ను పంపిస్తామని విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

### సత్యదేవుని దర్శించిన యానాం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి




అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని పాండిచ్చేరి యానాం వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి.కృష్ణారావు దంపతులు శ్రీ స్వామివారి వ్రత మాచరించి స్వామివార్ని దర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు మహదాశీర్వాదము గావించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## దళిత మహిళను వివస్త్రను చేసి అవమానించడం దారుణం

తాళ్ళరేవు : విశాఖజిల్లా జెర్రిపోతుల పాలెంలో దళిత మహిళను వివస్త్రను చేసిన దుర్మార్గపు ఘటనను అందరూ ఖండించాలని మండల దళిత యునేటెడ్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్య సమాజం తలదించుకోనేలా అనాగరిక చర్యలకు పాల్పడిన వ్యక్తులను తక్షణమే అరెస్టుచేయాలని వారిపై ఎస్సీఎస్టీ అట్రసిటీ కేసు నమోదుచేయాలన్నారు. ఇరుపక్షాలమద్య తలెత్తిన భూసమస్యను పరిష్కరించవలసిందిపోయి మహిళ పట్ల ఈ విధంగా ప్రవర్తించడం ధారణం అన్నారు ఇటువంటివారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కల ప్రసాద్‌బాబు, కావూరి సత్యనారాయణ, మందనక్క తణుకురాజు, జి. మోహన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తీరానికి గుర్తు తెలియని మృతదేహం



భీమినిపట్నం : భీమిలి మండలం ఉప్పాడ తీరానికి గుర్తు తెలియని మృతదేహం సముద్ర తీరానికి కొట్టుకొని వచ్చిందని స్థానికులు పోలీసులకు తేలియజేసారు. వెంటనే సంఘటన స్థలంకు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భవిత సెంటర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

భీమునిపట్నం : భీమునిపట్నంలో గల భవిత సెంటర్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా భీమిలి ఎం.పి.పి. యరబాల.క్రిష్ణవేణి, ఎం.ఇ.ఓ కె.బాలమణి, ఎం.పి.డి.ఓ. కె.హరిప్రసాద్, వై.ఎం.సి.ఏ. అధ్యక్షులు కె.ఎస్.ఎం. సుధాకర్ హాజరు అయ్యారు. ఎం.పి.పి. యరబాల.క్రిష్ణవేణి మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు స్నేహాన్ని పెంపోదిస్తాయిని అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి పిల్లలకు కేక్, స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కెజియకుమారి, ఎస్.ఎస్.ఎస్. కుమారి పిల్లలు, ఉపాధ్యాయులు పక్కి.ఉత్తమ్ కుమార్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



68వ వార్డు పరిధి గోపాలపట్నం హైస్కూల్ గ్రౌండ్ లో కడుతున్న ఇండోర్ స్టేడియం పనులు లను గురువారం ప్రభుత్వ వీప్ గణబాబు పరిశీలించారు ఈ కార్యక్రమంలో అధికారులు డిఈ తాతజీ, ఎఈ నాయుడు వార్డు అధ్యక్షులు నారిపిన్ని సత్తిరాజు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ట్రజర్ బాబి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## - ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు



అమలాపురం : ముమ్మిడివరం విశ్వాస్ ఒకేషనల్ కళాశాల ప్రాంగణంలో గురువారం ఉదయం అమలాపురం చిరంజీవ నర్సింగ్ హోమ్ అండ్ ఎమర్జెన్సీ హాస్పటల్ అధినేత శ్రీమతి బిఎస్ రాధమ్మ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎన్.వి.వి.సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో ఎక్కువ మంది డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్నారన్నారు. రెండవసారి జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. అనంతరం ఆయన ఆరోగ్యాన్ని డాక్టర్ కృష్ణ ప్రసాద్ పరీక్షించారు. ఈ సందర్భంగా రాధామ్మ మాట్లాడుతూ వ్యాధుల పట్ల అప్రమత్తతతో ఉండాలని, అలాగే అవగాహన కలిగివుండాలన్నారు. ఈ శిబిరం డాక్టర్ కృష్ణ ప్రసాద్ సారధ్యంలో డాక్టర్ బడేటి నాగేశ్వరరావు బృందం రోగులకు సేవలందించారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అనంతరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబును రాధమ్మ కృష్ణ ప్రసాద్ దంపతులు దుశ్శాలువా, పూలమాలలు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, ఛైర్‌పర్సన్ చెల్లి శాంతి అశోక్, వైస్‌ఛైర్మన్, కౌన్సిలర్ రెడ్డి సుధీర్, విశ్వాస్ విద్యాసంస్థల డైరెక్టర్ అయితాబత్తుల బుజ్జిదొర, డాక్టర్ కె.వరప్రసాద్, డాక్టర్ జి.ఉమాకళ్యాణి, జె.హేమంత్, కె.కృష్ణ, ఎం.రాజు, టి.లక్ష్మీ, యు.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో వైయస్ ఆర్ సిపి అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్ రెడ్డి 45వ జన్మదినోత్సవంను పురస్కరించుకొని అన్నవరం వైసీపి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ముందుగా స్థానిక పాత బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థులకు, అభిమానులకు స్వీట్స్ పంపిణీ చేసారు. అనంతరం సత్యదేవుని తొలిపాంచాల వద్ద ప్రత్యేక పూజలు చేసి వృద్ధులకు దుప్పట్లను అందజేశారు.

అనంతరం పార్టీ అధ్యక్షుడు రాయవరపు.బాస్కరరావు, శెట్టిబత్తుల.కుమార్ రాజా, సరమర్ల.మధుబాబు, బివిఎస్వీ.ప్రసాద్, బత్తుల.రవికుమార్ మాట్లాడుతూ తమ నేత వైస్.జగన్ తన తండ్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కాంగ్రెస్ పార్టీ నుండి బయటకు వచ్చి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి 2014 ఎన్నికలలో తమ ప్రత్యర్థి టిడిపికి గట్టి పోటీని ఇచ్చిన ఏకైక వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాబోయే 2019 ఎన్నికలలో వైయస్.జగన్ మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి అని ఈ సందర్భంగా తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మండల వైసీపి కన్వీనర్ కూనిశెట్టి.మాణిక్యం, కొండపల్లి. అప్పారావు, కొల్లు. చిన్నా, బొబ్బిలి. వెంకన్న, మోషే రావు, తాడి. సత్యనారాయణ, తాటిపాక.కృష్ణ, దారా. వెంకటరమణ, రాయి. శ్రీనివాస్, గూనూరు. పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసిన వైకాపా నాయకులు



ఆలమూరు : వైయస్సార్‌సిపి అధినేత వై.యస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైయస్సార్‌సిపి రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు గారి ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వి.ఉమ, శైలజ, కొల్లి రాజారత్నం, శ్రీకృష్ణ దేవరాయ కాపుసంఘం అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), చల్లా భూషణం, డి.పి.రావు, కోలా నాని, సెంథిల్‌కుమార్, ఆచంట పండు, రాహుల్, చల్లా శ్రీను, తాతారావు మరియు వైయస్సార్‌సిపి యూత్ పాల్గొన్నారు.

## మండలంలో చంద్రన్న కానుక పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ఆలమూరు : మండలంలో పండుగల సందర్భంగా ఇస్తున్న చంద్రన్న కానుకలో భాగంగా ఈ సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు, సంక్రాంతిని పురస్కరించుకుని హిందువులకు ఇస్తున్న చంద్రన్న కానుక సరుకులు అందజేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ కె.పద్మావతి తెలిపారు. క్రిస్మస్‌ను పురస్కరించకుని మండలంలో చంద్రన్న కానుకల సరుకులు కేజీ గోధుమపిండి, పచ్చిశనగపప్పు, కందిపప్పు, బెల్లం అరకేజీ చొప్పున, పామాయిల్ అరలీటరు, 100 గ్రా॥ల నెయ్యితో కిట్లు సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తహశీల్దార్ పద్మావతి తెలిపారు.

# చిత్రభాను

# ఎం.సి.ఎ

మిడిల్ క్లాస్ అబ్బాయి

రివ్యూ







నాని.. సగటు ప్రేక్షకుడిని అన్ని రకాలుగా ఆకట్టుకోగలిగే సత్తా ఉన్న కథానాయకుడు. నాని సినిమా అంటే... వినోదం ఖాయం అనే నమ్మకం కలుగుతుంది. అలాంటి కథలని ఎంచుకుంటూ.. తనపై ఉన్న నమ్మకాన్ని సినిమా సినిమాకి పెంచుకుంటూ పోతున్నాడు. దానికి తగ్గట్టు విజయాలూ దక్కుతున్నాయి. మరోవైపు దిల్ రాజు తన పేరునే బ్రాండ్ గా మార్చుకున్నాడు. అందుకే ఈ కాంబినేషన్ పై వస్తున్న సినిమా.. ఎం.సి.ఎ పై అంచనాలు భారీగా పెరిగాయి. మరి ఈ కాంబో ఎలా ఉంది? నాని తనపై ఉన్న నమ్మకాన్ని ఇంకెంత పెంచుకున్నాడు? ఇంతకీ ఈ మిడిల్ క్లాస్ అబ్బాయి రూపురేఖలు ఎలా ఉన్నాయో చూద్దాం!

**కథేమిటంటే..**

రాజీవ్ (రాజీవ్), నాని ( నాని) అన్నదమ్ములు. రాజీవ్ పెళ్లితో ఆ ఇంట్లోకి భూమిక ప్రవేశిస్తుంది. ఆమె వచ్చాక అన్నయ్య తనని నిర్లక్ష్యం చేస్తున్నాడని ఫీల్ అవుతాడు నాని. వదిన ఆర్టీవో. తనకి వరంగల్ కు బదిలీ అవ్వడం వల్ల, తోడుగా నాని కూడా వెళ్తాడు. శివ(విజయ్) అనే క్రూరుడి వల్ల.. భూమికకు ఇబ్బంది ఎదురవుతుంది. వదిన సమస్యని తన భుజాలపై వేసుకుని నాని ఎలా పోరాడాడు, పల్లవి (సాయి పల్లవి) తో ప్రేమాయణం ఎలా మొదలయ్యింది? ఇంతకీ వదినకు వచ్చిన సమస్య ఏమిటి? అనేది తెరపై చూడాల్సిందే.

ఎలా ఉందంటే..

నాని- దిల్ రాజు కాంబో అంటే.. కథలో కచ్చితంగా కొత్త పాయింట్ ఆశిస్తారు. కానీ వేణు శ్రీరామ్ మాత్రం పాత కథని నమ్ముకున్నాడు. తన బలమంతా సన్నివేశాలు రాసుకోవడంలోనే ఉంది. అది ఫస్ట్ హాఫ్‌లో కనిపించింది. నాని అల్లరి, వదిన దగ్గర పనోడిలా ఫీల్ అవ్వడం, సాయి పల్లవితో రొమాంటిక్ ట్రాక్... ఇవన్నీ ఆకట్టుకునేవే. రొటీన్ కథని... సరదా సన్నివేశాలతో నడిపించాడు. విలన్ రాకతో కథలో యాక్షన్ ట్రాక్ మొదలవుతుంది. ద్వితీయార్థం మొత్తం... హీరో -విలన్ మధ్య ఆధిపత్య పోరే. 10 రోజుల పాటు వదినని కాపాడుకోవడానికి ఓ మరిది చేసే ప్రయత్నం తో సెకండ్ ఆఫ్ సాగిపోయింది. అయితే ఆ సన్నివేశాలు ఉత్కంఠగా తీర్చిదిద్దలేకపోయాడు దర్శకుడు. ఎమోషన్ సీన్స్ రాసుకున్నా అవి బలవంతంగా ఇరికించినట్టు అనిపించాయి. వదిన మరిదిల మధ్య ఎమోషన్ ఈ కథకు బలం. అయితే అవికూడా ప్రభావవంతంగా లేవు. అంతగా కథలో ఇన్వాల్వ్ చేయకపోవడం, సాయి పల్లవి అతిథిగా మారిపోవడం, ఫన్ మిస్ అవ్వడం.. ఇవన్నీ ఇబ్బంది పెట్టాయి. కథలో కొత్త మలుపులు లేకపోవడం, క్లైమాక్స్ కూడా రొటీన్‌గా సాగడంతో మిడిల్ క్లాస్ అబ్బాయి యావరేజ్ మిగిలిపోయాడు.

నాని నటన ఈ సినిమాకు ప్రధాన బలం. బలహీనమైన ఈ కథని తన నటనతో, టైమింగ్‌తో బలం తీసుకొచ్చాడు. అయితే కథల ఎంపికలో కాస్త జాగ్రత్త గా ఉండాలి. సాయి పల్లవి మరోసారి ఆకట్టుకుంది. ఏవండోయ్ నానిగారు పాటలో సిగ్నేచర్ స్టెప్‌తో ఆకట్టుకుంది. భూమిక నటన హుందాగా అనిపించింది. ప్రియదర్శిని, రాజీవ్ కనకాల ఓకే అనిపిస్తారు. విలన్‌గా ఓ కొత్త కుర్రాణి? తీసుకొచ్చారు. అతని నటనా ఆకట్టుకుంది.

దేవి సంగీతంలో మూడు పాటలు బాగున్నాయి. ఫోటోగ్రఫీ, మాటలు నచ్చుతాయి. ద్వితీయార్థంలో దర్శకుడి పట్టు సడలింది. హీరో, విలన్ మధ్య పోరు రసవత్తరంగా మలచలేకపోయాడు.


---

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



రావులపాలెం : వైఎస్సార్సీపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రం రావులపాలెంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్తపేట శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి, చిర్ల సోమసుందరరెడ్డి, కళా వెంకట్రావు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ జగన్ చేపట్టిన పాద యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, రానున్న రోజుల్లో జగనన్న రాష్ట్రంలో సువర్ణ అధ్యాయాన్ని చేపట్టబోతున్నారని ఆయన అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి నియోజక వర్గ స్థాయి కార్యకర్తలతో కొత్తపేట బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తపేట మండలంలో బిళ్ళకుర్రుకు చెందిన జిల్లా వైసిపి కార్యవర్గ సభ్యులు నెల్లి లక్ష్మీపతి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కేక్ కట్‌చేసి, వృద్దులకు, వికలాంగులకు, రోగులకు దుప్పట్లు, పండ్లు, బ్రడ్ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేసి అశేష కార్యకర్తల నడుమ జగన్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, కర్రి నాగిరెడ్డి, గొల్లపల్లి డేవిడ్‌రాజు, కొండేపూడి రామ కృష్ణ, తమ్మన శ్రీనివాస్, ముత్యాల వీరభద్రరావు, బొక్కా వెంకటలక్ష్మి, అప్పారి విజయకుమార్, కొవ్వూరి సుధాకరరెడ్డి, కాగిత సత్తిరెడ్డి, కముజు సత్యనారాయణ, వత్సవాయి కృష్ణంరాజు, బొరుసు గోవిందు, పోడూరి చింతారావు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన జగన్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్ష నేత, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకులు గురువారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పూడిమడక రోడ్‌లో గల, పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త గుడివాడ అమర్‌నాధ్ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో స్దానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో రోగులకు రొట్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే వేగి త్రినాధ్ ఆద్వర్యంలో గవరపాలెం పాఠశాలలో విద్యార్ధులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, గొర్లి సూరిబాబు, ఆళ్ల నాగేశ్వరరావు, సూరిశెట్టి రమణఅప్పారావు, జాజుల రమేష్, నారపల్లి చంద్రశేఖర్, ఒమ్మిరాముయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

---

పరవాడలో ఘనంగా వైఎస్.జగన్

## జన్మదిన వేడుకలు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ సంతబయలవైయస్ జగన్ మ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానిక ముఖ్య అతిధిలుగా పరవాడ సర్పంచ్ చుక్క రామునాయుడు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసు రావు, పరవాడ ఎమ్‌పిటిసి సిరపురపు అప్పలనాయుడు హాజరై కేకును కట్ చేసి వైసిపిశ్రేణులుకు పంచి పెట్టారు. అనంతరము నాయకులు మాట్లాడుతూ రానున్న రాజ్యం జగన్ అన్న రాజ్యం అని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టి కొసం కష్టించి పనిచేయాలని అన్నారు.ఈ కార్య క్రమంలో పైలఅప్పలనాయుడు, పైల హరేష్ , వెన్నెల సన్యాశిరావు, వైసిపియూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టిశేఖర్, చల్లాకనకారావు, మండలములో గల వైసిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రన్న కానుకల పంపిణిలో జాప్యం ..

**- స్థానిక నాయకులు ప్రారంభిస్తే గాని కానుకలు ఇవ్వలేమంటున్న డీలర్లు ..**

**- పండుగ సమీపిస్తున్న చంద్రన్న కానుకల పంపిణిలో జాప్యం ఎందుకంటూ ప్రశ్నిస్తున్న లబ్దిదారులు ..**

విశాఖపట్నం : ఇటివలే ఆర్ .అండ్ .బి కూడలి పౌర సరఫరాల గుడౌన్స్ లో క్రిస్మస్, సంక్రాతి చంద్రన్న కానుకల నాణ్యతను పరిశీలించిన జేసి సృజన ఈ నెల 20 తేది నుండి చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తామని ప్రకటించడంతో సంబందిత రెషన్ డిపోల చుట్టూ ప్రజలు ప్రదక్షణలు చేస్తున్నారు . ౦ండు రోజులు గడుస్తున్నా పండుగ కానుకలు ఇవ్వడం లేదని లబ్ది దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఈవిషయమై డీలర్లను ప్రశ్నిస్తే స్థానిక నాయకులు చంద్రన్న కానుకల పంపిణీ ప్రారంభిస్తే గాని తాము చంద్రన్న కానుకలను పంపిణీ చేయలేమంటున్నారని లబ్ది దారులు ఆరోపిస్తున్నారు .

పండుగ సమీపిస్తున్న చంద్రన్న కానుకల పంపిణీ లో ఎందకు జాప్యం చేస్తున్నారని దింతో పండుగ సమయాల్లో సొంత ఊర్లకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని స్థానిక ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అదికారులు స్పందించి త్వరిత గతిన చంద్రన్న కానుకలు లబ్ది దారులకు అందేవిధంగా చర్యలు చెప్పట్టాలని లబ్ది దారులు కొరుతున్నారు.

## చెత్తను కుండిల్లోనే వేయండి

నర్సీపట్నం : చెత్తను కుండిల్లోనే వేయాలని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయలసన్యాసిపాత్రుడు అన్నారు. నర్సీపట్నంకు కొత్త మంజూరైన భారీ స్థాయి కుండిలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షన్‌కు అందరూ సహకరించాలన్నారు. దీని కోసం పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ సురేంద్ర ఉన్నారు.

---

## ప్రగడ ఆద్వర్యంలో ఘనంగా

### జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



అచ్యుతాపురం: వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అద్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు యలమంచిలి వైఎస్ఆర్‌సిపి నాయకులు ప్రగడ నాగేశ్వర్రావు ఆద్వర్యంలో గురువారం అచ్యుతాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్‌చేసి ఆశ్రమ పాఠశాల విద్యార్ధులకు స్వీట్స్ పంచి, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు ప్రగడ చేతుల మీదుగా పంపిణీ చేసారు. అనంతరం ఆశ్రమ పాఠశాల విద్యార్ధులకు మద్యాహ్న బోజనం ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు నర్మాల కుమార్, కోన బుజ్జి, బీముని వెంకటేశ్వర్రావు, పోలవరపు పారు నాయుడు, మడుతూరు సర్పంచ్ శనివాడ జువ్వలనాయుడు, గంగూలి శ్రీను, తాతారావు, జూనియర్ నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు. కాగా ఆశ్రమ పాఠశాల విద్యార్ధులకు స్టీల్ ప్లేట్లు , గ్లాసులు, మద్యాహ్న బోజనం ఏర్పాటు చేసినందుకు ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు పట్నాయక్ దన్యవాదములు తెలిపారు.

## ఘనంగా వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు జగన్ జన్మదిన వేడుకలు




గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డులలో వైకాపా శ్రేణుల ఆద్వర్యంలో రాష్ట్ర ప్రతిపక్షనేత వైయస్ఆర్ పార్టీ, వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి

శుభాకాంక్షలను తెలిపారు. ప్రజలకోసం పోరాటం చేస్తున్న వైయస్ జగన్ నిండు, నూరేళ్ళ అష్టఐశ్వర్యాలతో జీవించాలని, రానున్న రోజులలో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యేవిధంగా దేవుడు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***జీవీయంసీ45వ వార్డులో............*** వైకాపా వార్డు అధ్యక్షుడు గుండపు నాగేశ్వరరావు ఆద్వర్యంలో ఏకేసి కాలనీలో రాష్ట్ర ప్రతిపక్షనేత వైయస్ఆర్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీకేక్‌ను కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేసారు. జన్మదినాన్ని పురస్కరించుకొని ఆనుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గుండపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను జగన్ మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలపై ప్రజలకోసం పోరాటం చేస్తున్న జగన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గేదెల రమణ, వారాది పాపారావు, కేబుల్‌రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమయం లేదు.. సమరమే మిగిలింది

## ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్



హైదరాబాద్: ఢీ అంటే ఢీ అంటూ మాటలతోనే యుద్ధం చేసుకున్నారు. ఇక సమయం లేదు సమరమే మిగిలి ఉంది. ఇప్పుడు దాన్లోనూ నేనంటే నేను అని పోటీ పడుతున్నారు. భారత యోధుడు, రాజస్థాన్ హీరో విజేందర్ డిసెంబరు 23న ఘనా ప్రొ బాక్సర్ ఎర్నెస్ట్ అముజుతో ఈ శనివారం విజేందర్ సింగ్ తలపడనున్నాడు. ఈ పోటీ నిమిత్తం ఒకరినొకరు ఎప్పటినుంచో హెచ్చరించుకుంటున్న సంగతి తెలిసిందే.

ప్రొఫెషనల్ బాక్సర్లు విజేందర్ సింగ్-అముజు.. ఈ నేపథ్యంలో ఇప్పటికే వీరిద్దరి మధ్య మాటల యుద్ధం కొన్ని వారాల ముందే మొదలైంది. మీ హీరోను మట్టి కరిపిస్తానని గతంలో ఎర్నెస్ట్ వ్యాఖ్యలు చేశాడు. 'నా సత్తా ఏంటో చూపిస్తా ' అని విజేందర్ సింగ్ బదులిచ్చాడు. శనివారం జరగనున్న బౌట్‌లో విజయం నాదంటే కాదు నాదని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. 'అముజుతో పోరు కోసం గత రెండు నెలలుగా ఎంతో సాధన చేస్తున్నాను. ఫిజికల్‌గా, మెంటల్‌గా పోరుకు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యా. ఈ ఏడాది విజయంతో ముగించాలని ఎదురుచూస్తున్నాను. ప్రత్యర్థి ఎర్నెస్ట్ ఎంతో అనుభవం కలవాడు. నా కంటే ఎక్కువ రౌండ్లు ఆడిన అనుభవం అతనికి ఉంది. సాంకేతిక అంశాలపై దృష్టిపెట్టి ప్రత్యర్థిని పడగొట్టే ప్రయత్నంలో ఉన్నా. పటిష్టమైన వ్యూహాలతో అతన్ని ఎదుర్కోబోతున్నానని అని తెలిపాడు.

**దానికి స్పందించిన ఎర్నెస్ట్ ..**

'ఇండియాలోనూ నా జైత్రయాత్రను కొనసాగిస్తాను. అందులో ఎలాంటి సందేహం లేదు. తొమ్మిది బౌట్లు గెలిచిన విజందర్ నాకు పెద్దగా పోటీ ఇవ్వలేడు. విజేందర్ పోరుకు ముందు నాకు ఎలాంటి ఒత్తిడి లేదు. నిద్రలేని రాత్రులు లేవు. అతన్ని బౌట్‌లో చిత్తు చేస్తా. అతడికి నాతో పోరే నిజమైన సవాలు' అని ఎర్నెస్ట్ తెలిపాడు.

## గీతం విద్యార్థినులకు
# అక్కినేని స్కాలర్‌షిప్‌లు




విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా ఎమ్మెస్సీ కోర్సు అభ్యసిస్తున్న ఇద్దరు గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు అక్కినేని నాగేశ్వరరావు, శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ ల పేరిట ఏర్పాటు చేసిన స్కాలర్‌షిప్‌లు లభించాయి. ప్రకాశం జిల్లా యడ్లపూడి మండలం అనంతపూర్ గ్రామానికి చెందిన పి.రమ్య, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జాజ్‌పూర్ మండల్ డోలిపూర్ గ్రామానికి చెందిన పి.ఆర్.సావిత్రి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా ఎమ్మెస్సీ రసాయన శాస్త్రం కోర్సును అభ్యసిస్తున్నారు. మొదటి ఏడాది కోర్సు కాలంలో విద్యార్థినులు కనబరిచిన ప్రతిభ ఆధారంగా అక్కినేని స్కాలర్‌షిప్ కింద ఒకొక్కరికి రూ. 40 వేల రూపాయలను బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు అంతరా తీయంగా ప్రతిభ కనబరుస్తున్నారని, రానున్న కాలంలో సైన్స్‌కు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా గ్రామీణ యువతకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అంగన్‌వాడి కార్యకర్తలకు పోషకాహార తయారీపై అవగాహన కల్పించామన్నారు. కాగా నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులకు బుధవారం గీతం సైన్స్ కోర్సులపై తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# మూడేళ్లుగా సాహిత్య సేవలో తరిస్తున్న రా.ర.వే.

రాజాం : గత మూడు సంవత్సరాలుగా రాజాం పట్టణంలో క్రమం తప్పకుండా నెలకొక సమావేశం వంతున రాజాం రచయితల వేదిక సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రాచీన సాహిత్యం,ఆధునిక సాహిత్యం అనే తేడా లేకుండా తెలుగు భాషలో వెలసిన వివిధ గ్రంథాలలోని కవితాంశాలను చర్చించడం, తెలుగు కవులను గూర్చి, భాషా సంప్రదాయాలను గూర్చి ఆయా సమావేశాలలో ప్రముఖ వ్యక్తులచే ఉపన్యాసాలు ఇప్పించడం చేస్తోంది రా.ర.వే. ప్రముఖ రచయితగా రంగనాథం నిర్వహణలో రచయితల వేదిక భాషా సాహిత్య చర్చలతోపాటు పుస్తక సమీక్షలు స్వీయ రచనా పఠనం చేయిస్తూ చైతన్యవంతంగా నడుస్తోంది .ఆంగ్ల భాష వెల్లువలా తెలుగు భాషపై దాడిచేస్తున్న ప్రస్తుత తరుణంలో మాతృభాషా సేవలో రచయితల వేదిక ముందుకు ఉరుకుతుండడం ముదావహం. కొడిగడుతున్న తెలుగు భాషా దీపం మరికొన్నాళ్లపాటు భాస్వంతంగా వెలగాలనే కోరికతో ఒక నిశ్శబ్ద విప్లవంగా రా.ర.వే ముందడుగు వేస్తోంది. 2015 జనవరి 26న ప్రారంభమయిన రాజాం రచయితల వేదికపై స్థానిక రచయితలైన దామెరవెంకటరావు రచించిన గీతాంజలి అనువాదం, ముయిద ఆనందరావు రచించిన కోటిగాడా తెలుసుకో, పాలకొండ నుండి బౌరొతు శంకరరావు రాసిన శంకర వచనములు అనే గ్రంథాలను సమీక్షించడం జరిగింది. శ్రీకాకుళం నుండి బి.వి.ఎ. రామారావు నాయుడు, ఈ వేమన, మేడూరి సూర్య సత్యనారాయణమూర్తి, పార్వతీపురం నుండి ప్రముఖ కథా రచయిత గంటేడ గౌరునాయుడు, పొందూరు నుండి అల్లంశెట్టి చంద్రశేఖరరావు, వాల్తేరునుండి గురుగుబిల్లి గోపాలరావు, చీపురుపల్లి నుండి తామరాపల్లి రామకృష్ణ వచ్చి ముఖ్య ప్రసంగాలు చేసి సాహితీ కిరణాలు ప్రసరింపజేశారు. వేదిక సభ్యులు కాకినాడ పూజ్యనాథం ఆచారి, గార రంగనాథం, గురుగుబిల్లి జగన్నాథరావు, భావశ్రీ, నేతేటి గణేశ్వరరావు, దామెర వెంకటరావు, రౌతు గణపతిరావు నాయుడు, ఒమ్మి రమణమూర్తి, ఆల్తి మోహనరావు, డోల వాసుదేవ రావు, వెలుగు రామినాయుడు, వారాడ వంశీ కృష్ణ, గొర్లె రామచంద్రినాయుడు, గుత్తి నరసింహులు వేదికపై పలుమార్లు సాహిత్య ప్రసంగాలు చేశారు. పలుప్రాంతాల్లో




జరిగిన కవి సమ్మేళనాల్లో పాల్గొని సన్మానాలందుకొన్న కుదుమ తిరుమల రావు, ఉరిటి గున్నేశ్వరరావులు ఈ వేదికవారే కావడం గర్వ కారణం. ఒక విజేత, కవన జ్వాల, అమరావతి- ఇలా కవితా సంపుటి ఏదైనా ఈ వేదిక సభ్యుల కవితలు పది ఉంటాయి. కవితలు ఆంధ్రజ్యోతి నవ్య పత్రికలోముద్రితమౌతున్నాయి. నేతేటి గణేశ్వరరావు, ఆల్తి మోహనరావుల రచనలు కూడా ఉత్తరాంధ్ర వంటి పత్రికలలో ముద్రిత మవుతున్నాయి. ఈవేదికపై ఒకపక్క భాషా సాహిత్యాల అధ్యయనం, మరోపక్క సామాజిక స్పృహతో కూడిన రచనలు చేయడం జరుగుతోంది. ఈ కృషినంతటినీ ఎప్పటికప్పుడు పత్రికలద్వారా ప్రజలకు తెలియజేస్తూ, సమాజంలో తెలుగు వెలగడానికి కృషి చేస్తున్నారు. కుదుమ తిరుమలరావు, డోల వాసుదేవరావు, ఆల్తి మోహనరావు, గులివిందల షణ్ముఖరావు, వంటి యువ సాహితీవేత్తలు తమ కలాల పదును పరీక్షించు కుంటున్నారు. రాజాం సాహితీవేత్తల కృషి ఇలాగే కొనసాగితే తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించ దగ్గ విమర్శకులు, కవులు, రచయితలు, కథకులు ఈ వేదికనుండి పుట్టుకొస్తారనడంలో సందేహంలేదు.

## భారత్‌తో స్నేహం చేద్దాం... పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు !

న్యూఢిల్లీ: అమెరికాతో భారత సంబంధాలు బలపడుతున్న నేపథ్యంలో పాకిస్తాన్‌కు భయం పట్టుకున్నట్టుంది... భారత్‌తో కయ్యానికి కాలు దువ్వితే తమ ఉనికికే ప్రమాదం అనుకున్నారో ఏమోగానీ.. ఇవాళ పాకిస్తాన్ ఆర్మీచీఫ్ ఎన్నడూ లేనివిధంగా స్నేహగీతం అందుకున్నారు. భారత్‌తో సంబంధాలు మెరుగుపర్చుకోవాలంటూ పాక్ సెనేటర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక పత్రిక ది డాన్ ఓ ఆసక్తికర కథనం ప్రచురించింది. భారత్‌తో మైత్రి విషయంలో ప్రభుత్వానికి సైన్యం సహకారం కూడా ఉంటుందని ఆయన పేర్కొన్న ట్టు వెల్లడించింది. ఇస్లామాబాద్‌లో జరిగిన పార్లమెంటరీ ఫోరంలో... పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఖమర్ జావేద్ బజ్వా సహా పలువురు సైనికాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జావేద్ బజ్వా మాట్లాడుతూ..భారత్‌తో సంబం ధాలు సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు రాజకీయ నాయకత్వం ముందుకు రావాలి. అలాంటి ప్రయత్నాలకు సైనిక సహకారం తప్పకుండా ఉంటుంది... అని పేర్కొన్నారు.

భారత్‌తో పాటు పొరుగుదేశాలతో కూడా సంబంధాలు మెరుగు పర్చుకునే దిశగా ప్రయత్నించాలన్నారు. భారత ఆర్మీలోని అధిక భాగం సైనిక సంస్థలు పాకిస్తాన్ లక్ష్యంగానే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.



## సింహాద్రినాధుని దర్శించుకున్న మల్లాడి దంపతులు

యానాం: స్థానిక ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు దంపతులు తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వివిఎస్ ప్రసాద్ పూలమాల వేసి ఆహ్వానం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం వీరు కప్పస్థంబం ఆలింగనం చేసుకుని వేద నాదాల మధ్య బేడాప్రదక్షణ చేసారు. స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ పర్యవేక్షకులు రమణ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.

# ఆద్యంతం స్తబ్దుగానే..

ముంబయి: దేశీయ మార్కెట్లు గురువారం ఫ్లాట్‌గా ముగిశాయి. మదుపర్లలో నెలకొన్న అస్థిరత నేపథ్యంలో ఆద్యంతం స్తబ్దుగా సాగిన సూచీలు.. చివరకు అత్యల్ప నష్టాలను నమోదు చేశాయి. జాతీయ, అంతర్జాతీయంగా ఎలాంటి పరిణామాలు లేకపోవడమే ఇందుకు కారణం. ఇవాళ్టి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ స్వల్పంగా 21 పాయింట్లు కోల్పోయి 33,756 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా అత్యల్పంగా నాలుగు పాయింట్లు పడిపోయి 10,440 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.08గా కొనసాగుతోంది.

ఎన్‌ఎస్‌ఈలో ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హిండాల్కో, టాటాస్టీల్, హీరోమోటార్స్ షేర్లు లాభపడగా.. మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యునిలివర్, మారుతి సుజుకీ, యాక్సిస్ బ్యాంక్, జీ ఎంటర్‌టైన్‌మెంట్స్ షేర్లు నష్టపోయాయి.


మీరు భారతీయుడైన ఒక వ్యక్తికి నెలవారీ అద్దె

రూ. 50,000 కంటే ఎక్కువ చెల్లిస్తున్న

వ్యక్తి */హెచ్‌యుఎఫ్* అవుతారా?

కోట్ చేయండి పాన్‌ను




అప్పుడు:

- ఐ.టి. చట్టం 1961 యొక్క 194-1బి క్రింద ఆర్థిక సంవత్సరపు చివరి నెలకై అద్దె చెల్లించునపుడు, లేదా ప్రాంగణం ఖాళీ చేసే/ఒప్పందం ముగిసినపుడు 5% టిడిఎస్ తగ్గించి & జమ చేయండి.
- తగ్గిన పన్ను వివరాలను టిఐఎన్ వెబ్‌సైట్: (అద్దెదారుడు టాన్ పొందాల్సిన అవసరం లేదు)లోనే ఫారం నెం. 26క్యూసిలో భూస్వామి యొక్క సరియైన పాన్‌తో అప్‌లోడ్ చేయగలరు.
- ఫారం నెం. 26క్యూసి అప్‌లోడ్ చేసిన 15 రోజులలోగా ట్రేసెస్ వెబ్‌సైట్: నుంచి ఫారం నెం. 16సిలో భూస్వామికి టిడిఎస్ సర్టిఫికేట్‌ను డౌన్‌లోడ్ చేసి జారీ చేయండి.

(ఐ.టి. చట్టం 1961 యొక్క సెక్షను 44ఎబి యొక్క క్లాజు (ఎ) మరియు (బి) క్రింద ఆడిట్‌కు వర్తించు వారు మినహాయించి)

వివరణాత్మక విధానము, టిడిఎస్‌ను అంగీకరించే అధీకృత బ్యాంకు శాఖల జాబితా మరియు తరచు అడిగే ప్రశ్నలు(ఎఫ్ఎక్యూలు) సూచనలకై వెబ్‌సైట్: www.tin-nsdl.com లో లభించును.

davp 15401/13/0095/1718

Visit: www.incometaxindia.gov.in
www.cleanmoney.gov.in

@IncomeTaxIndia

Download : "AAYKAR SETU" Taxpayers Services Module & Mobile Application

Income Tax Department
Central Board of Direct Taxes


VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com